

ఒక శిశువు రోజుకు 400 సార్లు నవ్వుతాడు, కౌమారదశలో ఉన్న వ్యక్తి 17 సార్లు మాత్రమే నవ్వుతాడు, ఇక పెద్దవాళ్లయితే అస్సలు నవ్వనే నవ్వరు.మనం మనస్ఫూర్తిగా నవ్వలే కపోతు న్నాం; దానికి కారణం మనం మోస్తున్న ఒత్తిడి, ఆందోళనలే. ధ్యానం ద్వారా మీరు మీ సహజ స్థితికి- అంటే స్వచ్ఛమైన అమా యకత్వానికి-తిరిగి చేరుకోవ చ్చు. "మీ చుట్టూ ఉన్న విషయాల పట్ల మీకు ఆశ్చర్యం కలిగితే, మీ జీవితంలో యోగ ప్రారంభమైం దని అర్థం.అద్భుతమైన దానితో మీరు ఇప్పటికే ఏకమవుతు న్నారు.ఈ విశ్వం అద్భుతాలతో నిండి ఉంది; అది మిమ్మల్ని కూ డా అద్భుతంగా మారమని ఆ హ్వానిస్తోంది."

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ

ప్రజా దీవెన

www.prajadeevena.com

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 06 | శుక్రవారం | 13 నవంబర్ 2026 | పేజీలు : 04 వెల ₹ 5

ఉన్నపలంగా ఉస్మానియా భవనాలు



మూడు టిమ్స్‌లకు ఏకీకృత నియామకాలు

అవసరాలను బట్టి ఆస్పత్రుల మధ్య బదిలీలు

నిమ్స్, టిమ్స్ మధ్య సమన్వయం ఉండాలి

వైద్య సిబ్బంది నియామక ప్రక్రియ వేగవంతం

2027 చివరికి ఉస్మానియా కొత్త భవనం

వైద్యులు, సిబ్బంది హాజరుకు బయోమెట్రిక్ అమలు తప్పనిసరి

వైద్య, ఆరోగ్య శాఖపై సమీక్షలో సీఎం రేవంత్



ప్రజా దీవెన, హైదరాబాద్ : వచ్చే జూన్ 2 నాటికి అల్వాల్, ఎల్బీనగర్‌లోని తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆస్పత్రులు, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, నిమ్స్ విస్తరణ పనులు పూర్తి కావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే ఏడాది డిసెంబరు నాటికి ఉస్మానియా నూతన ఆస్పత్రి భవనం పనులు పూర్తి చేసి రోగులకు వైద్య సేవల కోసం అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. వైద్య, ఆరోగ్య శాఖపై గురువారం సీఎం సమీక్షనిర్వహించారు. టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, నిమ్స్ విస్తరణ, ఉస్మానియా నూతన ఆస్పత్రి భవనం నిర్మాణ పనులు, ఆయా ఆస్పత్రులకు అవసరమైన పరికరాల కొనుగోలు, వైద్యులు, సిబ్బంది నియామకాలు ఏకకాలంలో పూర్తి కావాలని ఆదేశించారు. నియామకాలకు

మిగతా 2 లో



ఇప్పుడంతా ఇన్‌స్టా రీల్స్

మీడియాలో వచ్చిన సమూల మార్పులకు నేనే సాక్షిని

ఇప్పుడు ఎక్కడ చూసినా వార్తా విశ్లేషకులే ఉంటున్నారు

మీడియాతో నాది సుదీర్ఘకాల సన్నిహిత అనుబంధం

జర్నలిస్టులతో దివాలీ మిలన్ సమావేశంలో ప్రధాని మోదీ

4 లో

మీడియా రంగంలో గత కొన్ని దశాబ్దాల్లో వచ్చిన సమూల మార్పులకు తానే ప్రత్యక్ష సాక్షిని అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. గతంలో మీడియాలో వార్తలు రావాలంటే ప్రెస్ నోట్‌లు పంపేవారమని, ఇప్పుడు వార్తలన్నీ ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌లోనే తెలిసిపోతున్నాయని తెలిపారు.

18న కేంద్ర మంత్రులతో మోదీ కీలక భేటీ!

పార్లమెంట్ సమావేశాల ఎజెండా, కీలక బిల్లులపై చర్చ

క్యాబినెట్ విస్తరణ, మంత్రుల శాఖల్లో మార్పులపై కూడా..

4



రూ. 200 కోసం సుప్రీంకోర్టు వరకు వెళ్తారా?

హైకోర్టు ఆగ్రహం..పిటిషన్‌ను ఉపసంహరించుకున్న పిటిషనర్

2

ఇంటర్‌కు ఇక ఇంతే సంగతులు

వచ్చే విద్యా సంవత్సరం నుంచి సీనియర్ సెకండరీ విధానం

సర్కారీ బడుల్లో టెన్త్ తర్వాత 12 శాతం డ్రాపౌట్లు

ఏటా 40-45వేల మంది 'ఇంటర్'కు దూరం

అందుకే పాఠశాల విద్యలో ఇంటర్ విలీనం

ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో 9, 10 తరగతులకూ అనుమతి..

బడులకు 12వతరగతి వరకూ అఫిలియేషన్

ఇంటర్ విద్య విలీనంపై సర్కారు కసరత్తు

2



పదో తరగతి పూర్తయితే. మళ్లీ 12వ తరగతిలోనే బోర్డు పరీక్ష. మధ్యలో ఉండే 11వ తరగతి బోర్డు పరీక్షను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వరుసగా మూడేళ్లు బోర్డు పరీక్షలు రాయాల్సి వస్తుండడంతో విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నట్టు గుర్తించిన ప్రభుత్వం దాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి సీనియర్ సెకండరీ విద్యా విధానాన్ని అమలు చేయనున్న ప్రభుత్వం ఆ దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది.



పోలీస్ స్థానాల్లో కీలక మార్పులు

అప్రధాన శాఖకు సజ్జనార్

కొత్త కమిషనర్‌గా మహేశ్ భగవత్

అకున్ సబర్వాల్‌కు శాంతి భద్రతలు

ట్రాఫిక్ నిర్వహణకు స్టీఫెన్ రవీంద్ర

ఆర్టీసీ ఎండీగా అనిల్ కుమార్

పౌర సరఫరాల శాఖకు నాగిరెడ్డి

రాష్ట్రంలో 19 మంది ఐపీఎస్‌ల బదిలీ

కీలక స్థానాల్లో సర్కారు మార్పులు

3

ఇప్పటి వరకు హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా ఉన్న వీసీ సజ్జనార్‌ను ప్రభుత్వం అప్రధాన శాఖకు బదిలీ చేసింది. ఆయనను అగ్నిమాపక శాఖ డీజీగా నియమించింది. డీజీ మహేశ్ మురళీధర్ భగవత్‌కు హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించింది. సజ్జనార్ హైదరాబాద్ సీపీగా కేవలం 14 నెలలు మాత్రమే పని చేశారు.

సమ్మిట్ సమరం

BHARAT SUMMIT
DELIVERING GLOBAL JUSTICE

హెచ్ఐసీసీలో సదస్సు ప్రారంభం.. నేడు, రేపు కీలక చర్చలు

70 దేశాలకు చెందిన వెయ్యి మంది ప్రతినిధులకు ఆహ్వానం

వీరిలో 315 మంది విదేశీయులు.. వంద మందికిపైగా

విదేశీ ప్రతినిధులకు వీసాల తిరస్కరణ, అనుమతి రద్దు

మోదీని ప్రశ్నించిన నార్వే జర్నలిస్టు హెలా వీసా కూడా రద్దు

నలుగురు విదేశీయులను కేంద్రం వెనక్కి పంపిందని, చాలామందికి వీసాలు మంజూరు చేయలేదని శ్రీధర్‌బాబు మండిపాటు

మోదీ సర్కారు తీరుపై కాంగ్రెస్, ఎడిటర్స్ గిల్డ్ తీవ్ర విమర్శలు

సమ్మిట్‌కు వ్యతిరేకంగా దిష్టిబొమ్మల దహనానికి బీజేపీ పిలుపు

ఉన్నపలంగా ఉస్మానియా భవనాలు

మొదటి పేజీ తరువాయి



సంబంధించి ఏకీకృత విధానం పాటించాలని, అవసరాలను బట్టి మూడు టిమ్స్ మధ్య వైద్యులు, సిబ్బంది బదిలీలు జరిగేలా వ్యవస్థ ఉండాలన్నారు. ఆస్పత్రుల నిర్వహణ, హౌస్ కీపింగ్ సిబ్బందిని ఔట్ సోర్సింగ్ విధానంలో చేపట్టాలని సూచించారు. టిమ్స్‌ల పర్యవేక్షణకు గ్రూప్-1 అధికారులను, హౌస్ కీపింగ్ సిబ్బంది పనితీరును పర్యవేక్షించేందుకు విశ్రాంత సైనికాధికారులను నియమిస్తామని తెలిపారు. టిమ్స్‌తో పాటు బోధన, నర్సింగ్ కాలేజీల పనులు, పరికరాల కొనుగోలు ప్రక్రియ ఏకకాలంలో పూర్తవ్వాలని ఆదేశించారు. నిమ్స్‌లో శస్త్రచికిత్సలకు ఎక్కువ సమయం పడుతోందని, ఆ కారణంగా సనత్‌నగర్ టిమ్స్‌ను పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. నిమ్స్‌లో పడకలు లేకపోయినా, శస్త్రచికిత్సలు ఆలస్యమైనా సనత్‌నగర్ టిమ్స్‌ను వినియోగించుకోవాలని సూచించారు. టిమ్స్‌లో వైద్యుల నియామకం పూర్తయ్యే దాకా బయటి నుంచి వైద్యులను నియమించుకోవాలన్నారు. వైద్యులు, సిబ్బంది నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కొత్తగా 16 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేశామని, నిర్మాణంలో ఉన్న 79 డయాలసిస్ సెంటర్ల పనులు త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వైద్యులు, సిబ్బంది హాజరు విషయంలో బయోమెట్రిక్ విధానం అమలయ్యేలా చూడాలన్నారు. మూడేళ్లలోనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో పడకల సంఖ్యను 30 వేల నుంచి 38 వేలకు పెంచిన విషయాన్ని సీఎం దృష్టికి అధికారులు తీసుకొచ్చారు. ఈ మూడేళ్లలో ప్రభుత్వాస్పత్రుల్లో ఔట్ పేషంట్ల సంఖ్య 7 కోట్ల నుంచి 9 కోట్లకు పెరిగిందని, ఇన్ పేషంట్ల సంఖ్య 23 లక్షల నుంచి 24.3 లక్షలకు పెరిగిందని సీఎంకు అధికారులు వివరించారు. మునుపు రాష్ట్ర బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి సగటున 3.9 శాతం కేటాయించగా, గత మూడేళ్లుగా సగటున 4.8 శాతం నిధులు కేటాయిస్తున్న విషయాన్ని సీఎం ప్రస్తావించారు. మూడేళ్లలోనే వైద్యులు, నర్సులు, ఏఎన్ఎంలు, పారా మెడికల్ పోస్టులు ఇలా మొత్తంగా 13,401 నియామకాలు పూర్తి చేశామని సీఎం తెలిపారు. మరో 5,640 నియామకాల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. సమీక్షలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర, వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా చోంగ్తూ, టీజీఎంఎసఐడీసీ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, వైద్య, ఆరోగ్య శాఖ కమిషనర్ ముషార్రఫ్ అలీ ఫరూఖీ, నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్, టిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నరేందర్ పాల్గొన్నారు.

ఇంటర్ కు ఇక ఇంతే సంగతులు

వచ్చే విద్యా సంవత్సరం నుంచి సీనియర్ సెకండరీ విధానం

సర్కారీ బడుల్లో టెన్త్ తర్వాత 12శాతం డ్రాపౌట్లు

ఏటా 40-45వేల మంది 'ఇంటర్'కు దూరం

అందుకే పాఠశాల విద్యలో ఇంటర్ విలీనం

వచ్చే ఏడాది 411 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 9-12 తరగతుల బోధన

ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో 9, 10 తరగతులకూ అనుమతి..

బడులకు 12వతరగతి వరకూ అఫిలియేషన్

ఇంటర్ విద్య విలీనంపై సర్కారు కసరత్తు



ప్రజా దీవెన, హైదరాబాద్ : పదో తరగతి పూర్తయితే. మళ్లీ 12వ తరగతిలోనే బోర్డు పరీక్ష. మధ్యలో ఉండే 11వ తరగతి బోర్డు పరీక్షను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వరుసగా మూడేళ్లు బోర్డు పరీక్షలు రాయాల్సి వస్తుండడంతో విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నట్టు గుర్తించిన ప్రభుత్వం దాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి సీనియర్ సెకండరీ విద్యా విధానాన్ని అమలు చేయనున్న ప్రభుత్వం ఆ దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. వాటిలో.. 11వ తరగతిని బోర్డు పరీక్ష నుంచి మినహాయించడం కీలకమైనది. కొత్త విధానంలో 10 తర్వాత 11వ తరగతి బోధన ఉన్నప్పటికీ వార్షిక పరీక్షలను బోర్డు పరీక్షలుగా పరిగణించరు. 8, 9వ తరగతి పరీక్షల్లాగానే వాటినీ నిర్వహిస్తారు. కేవలం 12వ తరగతిలోనే బోర్డు పరీక్ష ఉంటుంది. సీనియర్ సెకండరీ విద్యా విధానంపై గత ఏడాదిగా కసరత్తు చేస్తున్న విద్యాశాఖ.. వచ్చే విద్యా సంవత్సరం 2027-28 నుంచి సీనియర్ సెకండరీ పేరుతో కొత్త విధానాన్ని అమల్లోకి తేనుంది. ఐదోతరగతి పూర్తయిన విద్యార్థుల్లో 99.1 శాతం మంది 6వ తరగతిలో ప్రవేశం తీసుకుంటున్నారు. 8వ తరగతి తర్వాత 98.8 శాతం మంది 9వ తరగతి చదువుతున్నారు.. కానీ 10వ తరగతి తర్వాత ఇంటర్ ఫస్టియర్‌లో చేరే విద్యార్థుల శాతం 88శాతంగా ఉంది. గణాంకాల ప్రకారం.. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10 పూర్తయిన తర్వాత దాదాపు 40-45 వేల మంది విద్యార్థులు తదుపరి చదువులు కొనసాగించట్లేదు. వారిలో 96శాతం మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందినవారు. 70శాతం మంది బాలికలు. ఇంటర్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేయడం వెనుక ప్రధాన కారణం.. ఈ డ్రాపౌట్లను అరికట్టడమేనని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

అధ్యయనంలో తేలిందేంటంటే..

పది తర్వాత మరో విద్యాసంస్థలో ప్రవేశం పొందాల్సి రావడం, పాఠశాలలు అందుబాటులో ఉన్నవిధంగా జూనియర్ కాలేజీలు లేకపోవడం పది తర్వాత డ్రాపవుట్లు పెరగడానికి ప్రధాన కారణమని ప్రభుత్వం గుర్తించింది. ఈ సమస్య 10వ తరగతి వరకూ బోధన అందించే జడ్పీహెచ్ఎస బడుల్లోనే ఎక్కువగా ఉంది. అదే.. మోడల్ స్కూళ్లు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో మాత్రం 10 తర్వాత డ్రాపవుట్ రేట్ చాలా తక్కువగా ఉంటోంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాల్లోనూ 10 చదివినవారిలో 99శాతం మంది ఇంటర్ పూర్తి చేస్తున్నారు. కానీ.. ప్రభుత్వ ఆధ్వర్యంలోని పాఠశాలల్లో డ్రాపవుట్ రేట్ 12 శాతంగా ఉంది. మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, గురుకులాల్లో తరగతులు 12వరకు ఉన్నాయి. అందులో పది తర్వాత పాఠశాల మారే అవకాశం లేదు. ప్రాథమిక తరగతుల నుంచి ఇంటర్ వరకు ఒకే పాఠశాలలో చదవడంతో ప్రతి విద్యార్థికి అందులోని ఉపాధ్యాయులతో అనుబంధం ఉంటోంది. విద్యార్థుల విద్యా సామర్థ్యం గురించి ఉపాధ్యాయులకు తెలుసు కాబట్టి.. 10తర్వాత తీసుకోవాల్సిన గ్రూపుల గురించి, ఇంటర్ తర్వాత ఉన్నత విద్య గురించి వారు కౌన్సెలింగ్ అందిస్తున్నారు. ఈ అంశాలన్నీ విద్యార్థులు 12వ తరగతి వరకూ చదువు కొనసాగించడానికి, ఆ తర్వాత కూడా ఉన్నత విద్యవైపు మళ్లేందుకు దోహదపడుతున్నట్టు విద్యా శాఖ అధ్యయనంలో తేలింది. మరోవైపు.. ప్రభుత్వ బడుల్లో 10 పూర్తయ్యాక చదువు మానేసిన బాలికల్లో చాలామందికి వారి తల్లిదండ్రులు వివాహం జరిపిస్తున్నారు. రాష్ట్రంలో 18 సంవత్సరాల్లోపు జరుగుతున్న బాల్య వివాహాల్లో దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. అదే.. బడి చదువును 12వ తరగతి వరకూ కొనసాగిస్తే.. బాల్య వివాహాలు ఆగుతాయని, బాలికలు కనీసం 12వ తరగతి వరకు చదివేందుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం పేర్కొంటోంది.

411 జూనియర్ కాలేజీల్లో 9-12 బోధన..

వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్త విద్యావిధానం అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో.. ఆ దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న 430 ప్రభుత్వ జూనియర్ కాలేజీలను ఎలా ఉపయోగించాలన్న దిశగా అధికారులు కసరత్తు పూర్తిచేసినట్టు తెలిసింది. ఈ 430 కాలేజీల్లో 96.. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోనే ఉన్నాయి. అలాగే 260 కాలేజీలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు కేవలం 1 కి.మీ. దూరంలో ఉండగా, 55 కాలేజీలు 1-5 కి.మీ. దూరంలో ఉన్నాయి. కేవలం 19 కాలేజీలు మాత్రమే 5 కి.మీ. కంటే ఎక్కువగా దూరంలో ఉన్నాయి. 19 కాలేజీలు మినహాయిస్తే.. మిగతా 411 కాలేజీలు ఉన్నత పాఠశాలలకు సమీపంలోనే ఉండటంతో.. వచ్చే విద్యా సంవత్సరం నుంచి వాటిని 9-12 తరగతులకు ఉపయోగించుకోవాలని అధికారులు భావిస్తున్నారు. వాటిలో విద్యార్థుల సంఖ్యను బట్టి అవసరమైనచోట అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టనున్నారు.

కాలేజీల్లో 9, 10వ తరగతి అనుమతులు..

ప్రభుత్వ బడుల విషయంలో స్పష్టత ఉన్నప్పటికీ.. ప్రైవేటు ఉన్నత పాఠశాలలు, జూనియర్ కాలేజీలపై ఇప్పటివరకు స్పష్టత లేదు. దీనిపైనా అధికారులు ఓ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. ఇప్పుడు 10వ తరగతి వరకు ఉన్న ఉన్నత పాఠశాలలు 11, 12వ తరగతి వరకు చదువు చెప్పడానికి అవసరమైన అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే ఇంటర్ బోధన అందిస్తున్న ప్రైవేటు జూనియర్ కాలేజీలు 9, 10వ తరగతులకూ అనుమతి పొందవచ్చు. 9-12 వరకు ఒకేచోట బోధన ఉండాలన్నది ప్రభుత్వ నిర్ణయం కాబట్టి.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దాదాపు 1500 ప్రైవేటు జూనియర్ కాలేజీలు 9-12 వరకు బోధన అందించాల్సి ఉంటుంది. అయితే ఒకేసారి 9, 10 తరగతులు ప్రారంభించవచ్చు లేదా వచ్చే ఏడాది 9వ తరగతి తర్వాతి ఏడాది 10వ తరగతికి కూడా అనుమతి పొందే వెసులుబాటు ఇవ్వాలని విద్యాశాఖ భావిస్తోంది. కొత్త విద్యావిధానానికి సంబంధించి ప్రభుత్వం త్వరలో మార్గదర్శకాలు విడుదల చేయనుంది.

మూఢ నమ్మకాలు, భయానికి నలుగురి బలి

చేతబడులు చేస్తున్నారని ఇద్దరు వృద్ధుల హత్య

తమనూ వదలరనే భయంతో దంపతుల ఆత్మహత్య

కొత్తగూడెం జిల్లా ఆదివాసీ గ్రామం బుడుగులలో ఘటన

ప్రజా దీవెన, మణుగూరు : మూఢ విశ్వాసాలకు ఇద్దరు వృద్ధులు దారుణ హత్యకు గురవ్వగా, తమనూ వదిలిపెట్టరన్న భయంతో ఇద్దరు దంపతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఆదివాసీ గ్రామమైన బుడుగులలో జరిగింది. గ్రామానికి చెందిన పద్దం రాంబాబు (30), సునీత (25) దంపతులు. వీరికి ఇద్దరు కుమార్తెలు. ఏడాదిన్నర వయసుగల చిన్న కుమార్తె తరచూ అనారోగ్యంతో బాధపడుతోంది. పాపకు ఏదైనా చెడుపు జరిగిందేమోనని భావించి నివారణ పూజల కోసం రాంబాబు తండ్రి అయిన పద్ద మాసయ్య (68), ఆళ్లపల్లి మండలం బుసిరాయి గ్రామ వాస్తవ్యుడు, రాంబాబుకువరుసకు మామయ్య అయిన భీమయ్య (68)ను పిలిపించారు. పూజలు చేశాక మాసయ్య, భీమయ్య బుసిరాయి గ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యలో వారిని బుడుగుల గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు అడ్డుకున్నారు. చేతబడి చేస్తున్నారని ఆరోపిస్తూ ఇద్దరినీ చంపేసి అటవీ ప్రాంతంలోనే ఓ చోట పూడ్చేశారు. నెల తర్వాత ఈ జంట హత్యల ఘటన వెలుగులోకొచ్చింది. 10న నిందితులను అరెస్టు చేశారు. వారిచ్చిన సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి మృతదేహాలను వెలికితీసి కుటుంబసభ్యులకు అప్పగించారు. అంత్యక్రియలు కూడా పూర్తయ్యాయి. అయితే ఆ ఇద్దరు వృద్ధులను చంపేసినట్లుగానే తమనూ చంపుతారేమోనని సునీత భయపడింది. 'మనం ఇక్కడ ఉండొద్దు. లేదంటే మామ (మాసయ్య)ను చంపినట్లే మనల్నీ చంపుతారు. చత్తీస్‌గఢ్ వెళ్లిపోదాం' అని రాంబాబుపై ఒత్తిడి తెచ్చింది. ఆమె ప్రతిపాదనకు రాంబాబు ఒప్పుకోలేదు. ఈ విషయమ్మీద బుధవారం రాత్రి ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. భర్త తీరుతో తీవ్ర మనస్తాపానికి గురైన సునీత గురువారం ఉదయం పత్తి పంట కోసం తెచ్చిన పురుగుల మందు తాగి చనిపోయింది. భార్య మృతితో ఆవేదన చెందిన రాంబాబు అదే పురుగుల మందు తాగి అడవిలోకి పరుగు తీశాడు. వెంబడించి పట్టుకున్న స్థానికులు అతడిని తొలుత మణుగూరు ఆస్పత్రికి, అక్కడి నుంచి భద్రాచలం తీసుకెళుతుండగా మృతిచెందాడు. దంపతుల మృతితో వారి ఇద్దరు బిడ్డలే అనాథలయ్యారు. కాగా మూఢనమ్మకాల నుంచి ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీసులు, కళాజాత బృందాల ద్వారా గురువారం రాత్రి ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

చలి చంపుతున్న చమక్కులో

రాష్ట్రంలో గణనీయంగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

కోహీర్‌లో11.3 డిగ్రీలు.. రంగారెడ్డి జిల్లాలో 11.4 డిగ్రీలు

ఉదయం వేళ పొగమంచుతో వాహనదారులకు ఇబ్బందులు

సాయంత్రానికే నిర్మానుష్యంగా మారుతున్న రోడ్లు

రాత్రిళ్లు బయటకు వచ్చేందుకు జంకుతున్న జనం

ప్రజా దీవెన, హైదరాబాద్ : చలికి తెలంగాణ గజగజ వణికిపోతోంది. ఉమ్మడి మెదక్ జిల్లా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఈ సీజన్‌లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సంగారెడ్డి జిల్లాలోని కోహీర్ ప్రాంతంలో 11.3 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. జిల్లాలోని ఝరాసంగం, న్యాల్కల్‌లో 11.5, సత్వార్‌లో 11.6, అల్గోల్‌లో 11.8 డిగ్రీలుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జిల్లాలోని 25 గ్రామాల్లో 15 డిగ్రీలలోపే కనిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. మెదక్, సిద్దిపేట జిల్లాల్లోనూ చలి విజృంభించింది. మెదక్ జిల్లాలోని 13 గ్రామాల్లో, సిద్దిపేట జిల్లాలోని 20 గ్రామాల్లో 15 డిగ్రీలలోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం వేళ పొగమంచుతో వాహనదారులు, పనులకు వెళ్లేవారు ఇబ్బంది పడ్డారు.

రంగారెడ్డి జిల్లాలో చలిగాలుల తీవ్రత

రంగారెడ్డి జిల్లాలో 11.4 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. వికారాబాద్ జిల్లాలో 11.7 డిగ్రీలు, మేడ్చల్ జిల్లాలో 13.2 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 12 డిగ్రీలలోపు రికార్డయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు కూడా క్రమేపీ తగ్గుతున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చలిగాలుల తీవ్రత ఉండడంతో సాయంత్రానికే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. రాత్రిళ్లు జనం బయటకు వచ్చేందుకు జంకుతున్నారు.

రూ. 200 కోసం సుప్రీంకోర్టు వరకు వెళ్తారా?

హైకోర్టు ఆగ్రహం.. పిటిషన్‌ను ఉపసంహరించుకున్న పిటిషనర్

ప్రజా దీవెన, హైదరాబాద్ : ఒక కేసులో రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు కోసం ఇరువర్గాలు సుప్రీంకోర్టు వరకు వెళ్లడాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి తప్పుబట్టారు. ఇది ఎంతవరకు సమంజసమని కక్షిదారులను ప్రశ్నించారు. ఇరుపక్షాలతో న్యాయమూర్తి మాట్లాడటంతో పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు పిటిషనర్ అంగీకరించారు. అపోలో ఆస్పత్రిలో ఔట్ పేషెంట్‌గా వైద్యం చేయించుకునేందు కు వెళ్లిన రోగి నుంచి రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేయడాన్ని సవాల్ చేస్తూ ఏపీలోని విశాఖపట్నంకు చెందిన శంకర్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదిస్తూ.. పిటిషనర్ నుంచి రూ.200 వసూలు చేయడం అక్రమం అన్నారు. ఈ సందర్భంగా రూ.200 ఫీజు కోసం ఈ న్యాయపోరాటం చేయడం అవసరమా? అని పిటిషనర్‌ను ధర్మాసనం ప్రశ్నించింది. ఈ చిన్న మొత్తానికి రాష్ట్ర వినియోగదారుల కమిషన్, జాతీయ వినియోగదారుల కమిషన్, ఆ తర్వాత సుప్రీంకోర్టు వరకు వెళ్లి తిరిగి వచ్చి మళ్లీ హైకోర్టులో వాదనలు వినిపించడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. ఆస్పత్రి కూడా రూ.200 తిరిగి చెల్లిస్తే సరిపోయేది కదా? అని ప్రశ్నించింది. ఒకవేళ రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు ఆస్పత్రుల్లో రిజిస్ట్రేషన్ ఫీజులను ప్రశ్నించాలంటే పిల్ వేసుకోవాలని సూచించింది. పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని పిటిషనర్ చెప్పడంతో అంగీకరిస్తూ విచారణను ముగించింది.

మైనర్‌పై అఘాయిత్యం..

మెదక్ పోక్సో కోర్టు సంచలన తీర్పు

మెదక్ : మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో ఓ యువకుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ మెదక్ జిల్లా పోక్సో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. శిక్షతో పాటు నిందితుడికి రూ. 20,000 జరిమానా కూడా విధించింది. పోలీసుల వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లాకు చెందిన యువకుడికి, మెదక్ జిల్లాకు చెందిన మైనర్ బాలికతో పరిచయం ఏర్పడింది. చదువు మానేసి ఇంట్లోనే ఉంటున్న ఆ బాలిక, 2021 మే 11న ఇంటి నుంచి వెళ్లిపోయి కామారెడ్డిలోని తన స్నేహితురాలి ఇంట్లో ఉంది. ఈ విషయం తెలుసుకున్న నిందితుడు, బాలికకు ఫోన్ చేసి బస్టాండ్‌లో కలిశాడు. అక్కడి నుంచి తన ఇంటికి తీసుకెళ్లి రెండు రోజుల పాటు తన వద్దే ఉంచుకున్నాడు. బాలిక కనిపించకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసుగా నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తులో భాగంగా ఈ ఘటనను గుర్తించారు. నిందితుడిపై పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, పక్కా ఆధారాలు సేకరించి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం, నిందితుడిని దోషిగా నిర్ధారించి పై విధంగా శిక్ష ఖరారు చేసింది.

కరువు మండలాల్లో రుణాల వసూళ్లకు బ్రేక్

ప్రజా దీవెన, హైదరాబాద్ : తెలంగాణలో కరువు పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు భారీ ఊరట లభించనుంది. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ప్రభుత్వం రాష్ట్రంలో 365 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మండలాల్లో రైతులు తీసుకున్న పాత రుణాల వసూళ్లను 12 నెలల పాటు నిలిపివేయాలని నిర్ణయించింది. అంతేకాదు.. రుణాలు తిరిగి చెల్లించేందుకు రైతులకు 3 నుంచి 5 ఏళ్ల వరకు గడువు కల్పించనుంది. దీంతో అప్పుల చెల్లింపుల విషయంలో రైతులకు కొంత ఉపశమనం లభించనుంది.రాష్ట్రంలోని కరువు పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫారసుల మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రతిపాదనకు బ్యాంకర్లు కూడా సూత్రప్రాయంగా అంగీకరించారు. మంగళవారం ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) ప్రత్యేక సమావేశంలో ఈ మేరకు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బ్యాంకర్లతో మాట్లాడారు. కరువు కారణంగా పంటలు దెబ్బతిని ఇబ్బందులు పడుతున్న రైతుల నుంచి ప్రస్తుతం ఉన్న రుణాలను వెంటనే వసూలు చేయకుండా మారటోరియం అమలు చేయాలని కోరారు. అలాగే రానున్న రబీ సీజన్‌లో సాగు పనుల కోసం రైతులకు కొత్త రుణాలు కూడా ఇవ్వాలని సూచించారు.బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం.. ఓ మోస్తరు కరువు ఉన్న 254 మండలాల్లో రైతుల రుణాల వసూళ్లను 12 నెలల పాటు నిలిపివేస్తారు. ఈ రుణాలను తిరిగి చెల్లించేందుకు రైతులకు 36 నెలల గడువు కల్పిస్తారు. అంటే మూడేళ్లలోపు రుణాలను చెల్లించాల్సి ఉంటుంది. అదే తీవ్ర కరువు పరిస్థితులు ఉన్న 111 మండలాల్లోనూ 12 నెలల పాటు రుణాల వసూళ్లు నిలిపివేస్తారు. అయితే ఈ మండలాల రైతులకు రుణాల చెల్లింపునకు 60 నెలల గడువు ఇవ్వనున్నారు. అంటే ఐదేళ్లలోపు రుణాలు తిరిగి చెల్లించే అవకాశం ఉంటుంది.మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే.. మారటోరియం కోసం రైతులు ప్రత్యేకంగా ముందుకొచ్చినా, రాకపోయినా బ్యాంకులే అర్హులైన రైతులను గుర్తించి ఉపశమన చర్యలు చేపట్టనున్నాయి. రైతుల బ్యాంకు ఖాతాలను పరిశీలించి అర్హులకు మారటోరియం అమలు చేయడంతో పాటు రబీ సీజన్‌కు కొత్త రుణాలు కూడా మంజూరు చేయనున్నారు.ఫామ్‌లు అన్వేషించండిమారటోరియం అమలయ్యే 12 నెలల కాలానికి రైతుల రుణాలపై పడే వడ్డీ భారాన్ని తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

సివిల్స్ విద్యార్థిని కోల సింధు రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించిన కేటీఆర్

కోల సింధు రచనా ప్రతిభను అభినందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ప్రజా దీవెన, గోదావరిఖని: రామగుండం నియోజకవర్గం వేమునూర్ గ్రామ సర్పంచ్ కోల లత గారి కోడలు, కోల మహేష్ లక్ష్మీ దంపతుల కుమార్తె, సివిల్స్ విద్యార్థిని కోల సింధు రచించిన " అండ్ డిఫైనేబుల్ గర్ల్" పుస్తకాన్ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా కేటీఆర్, కోల సింధు రచించిన పుస్తకాన్ని అభినందిస్తూ, ఆమె రచనా ప్రతిభను కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, ప్రతిష్టాత్మకమైన ఆలిండియా సివిల్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.చిన్న వయసులోనే రచనా రంగంలో ప్రతిభను చాటుతూ, సివిల్స్ లక్ష్యంతో ముందుకు సాగుతున్న కోల సింధు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఈ సందర్భంగా పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి , బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రామగుండం నియోజకవర్గానికి చెందిన వ్యాల్ల హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ హైకమాండ్ సీక్రెట్ సర్వే

ప్రజా దీవెన, న్యూఢిల్లీ : 2023 డిసెంబర్‌లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 2026 డిసెంబర్ నాటికి ప్రజా పాలనకు మూడేళ్లు పూర్తి అవుతుంది. దీంతో ప్రభుత్వ పనితీరు, ప్రజాప్రతినిధుల వ్యవహారశైలి, పార్టీ క్షేత్రస్థాయి పరిస్థితులపై కాంగ్రెస్ నాయకత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పథకాల అమలుతోపాటు ప్రజల్లో పార్టీకి ఉన్న ఆదరణ, స్థానికంగా ఎదురవుతున్న సమస్యలు, ఎమ్మెల్యేల పనితీరు వంటి అంశాలను అంచనా వేయడంలో భాగంగా సర్వే చేయనున్నట్లు తెలుస్తోంది. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులు, ప్రజాప్రతినిధుల పనితీరు ఎలా ఉంది? కాంగ్రెస్? పాలనపై ప్రజాభిప్రాయం ఎలా ఉంది? పరిష్కారం కాని సమస్యలు ఏమైనా ఉన్నాయా? ఒకవేళ ఉంటే వాటిని ఎందుకు పరిష్కారం చేయలేకపోతున్నారు" అనే తదితర అంశాలపైన వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సర్వేకు సంబంధించిన వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతున్నట్లు పార్టీకి చెందిన ఓ నాయకుడు తెలిపారు.క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ నిర్వహిస్తున్న సర్వేలో ఎమ్మెల్యేల పనితీరుపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో విజయం తర్వాత ఎమ్మెల్యేలు ప్రజలకు ఎంతవరకు అందుబాటులో ఉంటున్నారు? నియోజకవర్గాల్లో సమస్యల పరిష్కారానికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారు? అభివృద్ధి పనుల పురోగతి ఎలా ఉంది? అనే అంశాలపై ప్రజల అభిప్రాయాన్ని తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. హామీల అమలు, ప్రజలకు అందుబాటులో ఉండే తీరు, అధికారులతో సమన్వయం, స్థానిక సమస్యలపై స్పందన ఆధారంగా ఎమ్మెల్యేల పనితీరును అంచనా వేయనున్నట్లు తెలుస్తోంది. "ప్రజల్లో ఎన్నికలకు ముందు ఆయా నాయకులపై ఉన్న ఆదరణకు, ఇప్పుడు ఉన్న అభిప్రాయానికి మధ్య తేడా ఎంత? ఏ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలపై అసంతృప్తి ఉంది? ఎక్కడ సంతృప్తి ఉంది?" అనే అంశాలపై దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది. "ప్రజలకు ఎమ్మెల్యేలు సమయం కేటాయిస్తున్నారా? అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తున్నారా?" అనే అంశాల్లో వారి పనితీరును అంచనా వేయడంలో ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు సమాచారం.కాంగ్రెస్‌లో అంతర్గత సమన్వయం కూడా మరో కీలక అంశంగా కనిపిస్తోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు ప్రజాప్రతినిధుల వ్యవహారశైలిలో మార్పులు వచ్చాయనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో ఉన్నాయి? సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తోందా? లేక బయట పార్టీల నుంచి వచ్చిన నేతలకు ప్రాధాన్యం ఇస్తున్నారా? అనే అంశాలపై సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ అభ్యర్థుల విజయం కోసం పనిచేసిన స్థానిక నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యేలు ఎలా వ్యవహరిస్తున్నారు? స్థానిక నాయకుల మధ్య సమన్వయం ఉందా? ఎక్కడైనా వర్గ విభేదాలు పార్టీ బలోపేతానికి అడ్డంకిగా మారుతున్నాయా? అనే అంశాలను పరిశీలించే అవకాశం ఉంది.రాష్ట్రంలోని నియోజకవర్గాల వారీగా క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసి, నవంబర్ నెలాఖరుకు సమగ్ర నివేదిక సిద్ధం చేయాలనే లక్ష్యంతో సునీల్ కనుగోలు బృందం పనిచేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ గడువుపై అధికారికంగా స్పష్టత లేదు. డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలన పూర్తి చేసుకోనున్నందున ఈ నివేదికకు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అమలు

రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్

ప్రజా దీవెన, రాజన్న సిరిసిల్ల : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నదని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ నియోజకవర్గ స్థాయి చేయూత నూతన పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జయ జయహే తెలంగాణ గీతంతో ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి రోజూ సుమారు 18 గంటలు శ్రమిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19వ తేది నుంచి కొత్తగా మంజూరైన పెన్షన్ల నగదు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. జిల్లాలో కొత్తగా 8,209 పెన్షన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ఇప్పటికే జిల్లాలో 1,13,264 మందికి పెన్షన్లు అందుతున్నాయని, కొత్తగా మంజూరైన పెన్షన్లతో కలిపి మొత్తం 1,21,473 మందికి ప్రతి నెలా పెన్షన్లు అందనున్నాయని వివరించారు. ఇందుకోసం ప్రతి నెలా సుమారు రూ. 25.97 కోట్ల నిధులను ప్రభుత్వం వెచ్చించనుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ లాంటి పథకాలను కొనసాగిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఒకవైపు సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అండగా నిలుస్తూ, మరోవైపు మౌలిక సదుపాయాల కల్పనతో రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు (తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా) గీత కార్మికులు, నేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ బాధితులు నుంచి ఇప్పటికే దరఖాస్తుదారులు స్వీకరించామని తెలిపారు. అర్హుల ఎంపిక కోసం అధికారులతో విచారణ చేయించామని పేర్కొన్నారు. ఆగస్టు 01 వ తేదీ నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించామని, ఆయా దరఖాస్తులను అధికారులు విచారణ చేయించామని తెలిపారు. ఈ నెల 18 వ తేదీ వరకు మంజూరు పత్రాలు అందిస్తామని పేర్కొన్నారు. 19వ తేదీన తర్వాత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమ అవుతాయని వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వారి పేరిట ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పించే పనులు చేయిస్తున్నామని పేర్కొన్నారు. మహిళా సంఘాల ద్వారా స్కూల్ విద్యార్థులకు యూనిఫాంలు కుట్టించే బాధ్యత అప్పగించామని తెలిపారు. వయోవృద్ధుల సంరక్షణ కోసం ప్రభుత్వ చట్టం చేసిందని, త్వరలో అమలు కానున్నదని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలుకల తిరుపతి, కచ్చకాయల ఎల్లయ్య, ఫ్యాక్స్ చైర్మన్లు వకులాభరణం శ్రీనివాస్, బొమ్మేన భాస్కర్, ఏగోలపు శ్రీనివాస్, గసికంటి ప్రభాకర్, పిల్లి కనకయ్య,ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పోలీస్ శాఖలో భారీ ప్రక్షాళన

అప్రధాన శాఖకు సజ్జనార్
కొత్త కమిషనర్‌గా మహేశ్ భగవత్
అకున్ సబర్వాల్‌కు శాంతి భద్రతలు
ట్రాఫిక్ నిర్వహణకు స్టీఫెన్ రవీంద్ర
ఆర్టీసీ ఎండీగా అనిల్ కుమార్
పౌర సరఫరాల శాఖకు నాగిరెడ్డి
రాష్ట్రంలో 19 మంది ఐపీఎస్‌ల బదిలీ
కీలక స్థానాల్లో సర్కారు మార్పులు



ప్రజా దీవెన, హైదరాబాద్ : ఇప్పటి వరకు హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా ఉన్న వీసీ సజ్జనార్‌ను ప్రభుత్వం అప్రధాన శాఖకు బదిలీ చేసింది. ఆయనను అగ్నిమాపక శాఖ డీజీగా నియమించింది. డీజీ మహేశ్ మురళీధర్ భగవత్‌కు హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించింది. సజ్జనార్ హైదరాబాద్ సీపీగా కేవలం 14 నెలలు మాత్రమే పని చేశారు. సాధారణంగా హైదరాబాద్ సీపీని రెండేళ్లు, అంతకంటే ఎక్కువ కాలమే కొనసాగిస్తుంటారు. ఎవరూ ఊహించని విధంగా సజ్జనార్ బదిలీ పోలీసు శాఖలో చర్చనీయాంశమైంది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇటీవలి కాలంలో జరిగిన ఒకటి రెండు అంశాల్లో ప్రభుత్వం కొంత అసంతృప్తిగా ఉండడమే బదిలీకి కారణమనే ప్రచారం జరుగుతోంది. కేంద్ర సర్వీసుల నుంచి ఇటీవలే తెలంగాణకు తిరిగి వచ్చిన అకున్ సబర్వాల్ పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్నారు. డీజీపీ తర్వాత అత్యంత కీలకమైన అదనపు డీజీపీ (శాంతిభద్రతలు) బాధ్యతలను ప్రభుత్వం ఆయనకు అప్పగించింది. రాష్ట్ర పోలీస్ శాఖలో భారీ ప్రక్షాళన జరిగింది. ఊహించని విధంగా కీలక స్థానాల్లో ఉన్న అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఒకేసారి 19 మంది ఐపీఎస్‌లను బదిలీ చేసింది. ఈ మేరకు సీఎస్ సంజయ్ జాజు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కీలకమైన హైదరాబాద్ సీపీ సహా ఏసీబీ, సీఐడీ, జైళ్లు, మహిళా భద్రత, అగ్నిమాపక శాఖల వరకు కీలక బాధ్యతల్లో సీనియర్ ఐపీఎస్‌లను మార్చింది. ప్రభుత్వం ఇటీవల కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌కు డైరెక్టర్‌గా సీనియర్ ఐపీఎస్ స్టీఫెన్ రవీంద్రను నియమించింది. ఒకరిద్దరు అధికారుల పనితీరు, వ్యవహార శైలిపై ప్రభుత్వం తీవ్ర అసంతృప్తితో ఉన్న కారణంగానే కీలక స్థానాల్లో మార్పులు జరిగాయనే చర్చ జరుగుతోంది.

బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా..

- డా. సౌమ్య మిశ్రా (1994) మహిళా భద్రత, షీ టీమ్స్, భరోసా
- స్వాతి లక్రా (1995) జైళ్లు, కరెక్షనల్ సర్వీసెస్
- మహేశ్ మురళీధర్ భగవత్ (1995) హైదరాబాద్ పోలీస్ కమిషనర్
- చారు సిన్హా (1996) డీజీ, ఏసీబీ, సీఐడీ (ఎఫ్ఏసీ)
- డా. అనిల్ కుమార్ (1996) వీసీఅండ్ఎండీ, టీజీఎస్ ఆర్టీసీ
- వి.సి. సజ్జనార్ (1996) డీజీ, ఫైర్ సర్వీసెస్, డిజాస్టర్ రెస్పాన్స్, సివిల్ డిఫెన్స్
- వై. నాగిరెడ్డి (1997) కమిషనర్, పౌర సరఫరాల శాఖ
- సంజయ్ కుమార్ జైన్ (1997) అదనపు డీజీపీ, ట్రైనింగ్ (ఎఫ్ఏసీ)
- విక్రమ్ సింగ్ మాన్ (1998) ఆపరేషన్స్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్
- ఎం. స్టీఫెన్ రవీంద్ర (1999) డైరెక్టర్, తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్ అండ్ రైల్ సేఫ్టీ బ్యూరో
- అకున్ సబర్వాల్ (2001) అదనపు డీజీపీ, శాంతిభద్రతలు
- ఎస్. చంద్రశేఖర్ రెడ్డి (2004) డైరెక్టర్, ఏసీబీ
- కార్తికేయ (2006) ఐజీపీ, మల్టీ జోన్--1
- కె. రమేశ్ నాయుడు (2006) ఐజీపీ, రైల్వేస్
- డి. జోయల్ డేవిస్ (2010) జాయింట్ డైరెక్టర్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్, టీజీ-టీమార్స్
- జి. చందన దీప్తి (2012) డీఐజీ, జోన్-7, జోగులాంబ (ఎఫ్ఏసీ)
- ఆర్. భాస్కరన్ (2012) డీఐజీ, ఇంటెలిజెన్స్ (ఎఫ్ఏసీ)
- కె. నారాయణ నాయక్ (2009) డీఐజీ, జోన్--శ్రీశై, బాసర (ఎఫ్ఏసీ)
- ఎల్.ఎస్. చౌహాన్ (2009) డీఐజీ, కో-ఆర్డినేషన్
- శ్రీ బాలాదేవి (ఎస్పీఎస్) డిప్యూటీ డైరెక్టర్ (అడ్మిన్), టీజీ-టీఎంఏఆర్ఎస్
- వి. అరవింద బాబు,ఐపీఎస్ (ఎస్పీఎస్) డీసీపీ, ఎస్ఎంఅండ్ ఐటీ, హైదరాబాద్

సమ్మిట్ సమరం

హెచ్ఐసీసీలో సదస్సు ప్రారంభం.. నేడు, రేపు కీలక చర్చలు

ప్రజా దీవెన, హైదరాబాద్ : భారత్ సమ్మిట్ ప్రారంభానికి ముందే రగడ ప్రారంభమైంది. సదస్సులో చర్చలకు ముందే రచ్చ మొదలైంది. రాజకీయ దుమారం రేగింది. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పరస్పరం విమర్శలు, ఆరోపణలు గుప్పించుకుంటున్నారు. సదస్సులో పాల్గొనే విదేశీ ప్రతినిధులకు కేంద్రం వీసాలను తిరస్కరించడమే ఇందుకు కారణం. భారత్ సమ్మిట్ 2026 గురువారం హెచ్ఐసీసీలోని తెలంగాణ రైజింగ్ వేదికపై ప్రారంభమైంది. శుక్ర, శని వారాల్లో సదస్సు కొనసాగనుంది. ముగింపు వేడుకల్లో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పాల్గొననున్నారు. అయితే, సదస్సుకు వస్తున్న పలువురి వీసాలను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించడం తాజాగా వివాదాస్పదమవుతోంది. విలేకరుల ప్రశ్నలను ఎందుకు ఎదుర్కోరు? అంటూ నార్వేలో ప్రధాని మోదీని ప్రశ్నించి అప్పట్లో వార్తల్లో నిలిచిన ఆ దేశ జర్నలిస్టు హెలా లీంగ్ స్వేన్‌సెన్‌కు జారీ చేసిన భారతీయ వీసాను కేంద్ర హోం శాఖ ఆఖరి నిమిషంలో రద్దు చేసింది. దీంతో 'భారత్ సమ్మిట్'లో ఆమె పాల్గొనలేని పరిస్థితి నెలకొంది. ఈ మేరకు హెలా బుధవారం ఎక్స్‌లో ఒక వీడియో పోస్ట్ చేశారు. 'భారత్ సమ్మిట్‌లో 'మీడియా భవిష్యత్తు, మీడియా స్వేచ్ఛ' అనే అంశంపై జరిగే సదస్సులో మాట్లాడేందుకు నన్ను ఆహ్వానించారు. నాకు వీసా, రాజకీయపరమైన అనుమతి కూడా లభించాయి. ప్రయాణానికి సిద్ధమై బుధవారం ఉదయం ఎయిర్‌పోర్టుకు బయల్దేరి వెళ్లటానికి కేవలం 10 నిమిషాల ముందు ఓస్లోలోని భారత రాయబార కార్యాలయం నుంచి ఫోన్ వచ్చింది. భారత్‌కు వెళ్లటానికి వీల్లేదని.. ఈ మేరకు కేంద్ర హోం శాఖ నుంచి ఆదేశాలు వచ్చాయని చెప్పారు" అని పేర్కొన్నారు. భారత్ సందర్శనకు వీసా ఇచ్చి, చివరి నిమిషంలో వెళ్లటానికి వీల్లేదని చెప్పటం ఏమిటని ప్రశ్నించారు. హోం మంత్రి అమిత్ షా జోక్యం కారణంగానే ఇలా జరిగి ఉంటుందన్నారు. "మేలో ఓస్లోలో మోదీని ప్రశ్నలు ఎందుకు ఎదుర్కోరని నిలదీసినందుకా? మోదీని, ఆయన విధానాలను విమర్శిస్తూ నేను పని చేసే నార్వే పత్రికలో వ్యాసాలు రాసినందుకా? భారతీయులు కూడా చూసేలా ఆన్‌లైన్‌లో విమర్శలు గుప్పించినందుకా? బిలియనీర్ వ్యాపారులు అంబానీ, అదానీలకు మోదీ అనుకూలంగా ఉండటాన్ని ప్రశ్నించినందుకా? కాక్రోచ్ జనతా పార్టీ సారథ్యంలో ప్రారంభమైన జెన్‌జీ ఉద్యమానికి అనుకూలంగా రాసినందుకా? సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను ఇంటర్వ్యూ చేసినందుకా? వీటన్నింటి కారణంగానే భారత్‌కు రాకుండా నన్ను అడ్డుకున్నారా?" అని ఆమె ప్రశ్నలు గుప్పించారు.

విదేశీ ప్రతినిధులకు వీసాల తిరస్కరణ

భారత్ సమ్మిట్‌కు రావాల్సిన పలువురు విదేశీ ప్రతినిధులకు కేంద్ర ప్రభుత్వం వీసాలను రద్దు చేసింది. సదస్సుకు హాజరయ్యేందుకు అంగీకరించిన వందమందికి పైగా విదేశీయుల వీసా దరఖాస్తులను తిరస్కరించటమో లేదా జాప్యం చేయటమో జరిగిందని సదస్సు నిర్వాహకులు ఆరోపించారు. సదస్సు కోసం వస్తున్న నలుగురు విదేశీ ప్రతినిధుల వీసాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం వారిని తిరిగి వెనక్కు పంపిందని మంత్రి శ్రీధర్‌బాబు ఆంధ్రజ్యోతికి వెల్లడించారు. సదస్సుకు ఆహ్వానం అందుకున్న చాలా మంది విదేశీయులకు వీసాలు మంజూరు చేయలేదనీ చెప్పారు. అదే విధంగా సదస్సుకు వచ్చిన విదేశీ ప్రతినిధుల సోషల్ మీడియా ప్లాట్ ఫారంను శంషాబాద్ విమానాశ్రయంలో ఇమిగ్రేషన్ అధికారులు చెక్ చేశారంటూ టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సదస్సుకు వస్తున్న వారి వీసాలను కేంద్రం రద్దు చేస్తుండటం జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లోనూ చర్చనీయాంశంగా మారింది.

భారత సదస్సు.. భారత వ్యతిరేక సదస్సు

సదస్సు ప్రారంభానికి ముందే కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య మాటలదాడి మొదలైంది. ఇది భారత వ్యతిరేక సదస్సు అంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు తీవ్ర విమర్శలు చేశారు. దేశంపై విషం చిమ్మే శక్తులకు ఇది వేదికగా నిలుస్తోందని దుయ్యబట్టారు. పదే పదే విఫలమవుతున్న రాహుల్ విజన్‌ను ప్రపంచానికి తెలియజెప్పేందుకు, ఆయన్ను ప్రధాని అభ్యర్థిగా లాంచ్ చేసేందుకు దీనిని నిర్వహిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. జాతి వ్యతిరేక సమ్మిట్‌ను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నల్ల జెండాలతో నిరసన తెలపాలని బీజేపీ కార్యకర్తలకు, నేతలకు రాంచందర్ రావు పిలుపునిచ్చారు. మరి కొందరు బీజేపీ నేతలు రాహుల్‌ను అడ్డుకుంటామనీ అన్నారు. కాంగ్రెస్ నేతలు సైతం బీజేపీ విమర్శలకు దీటుగా స్పందించారు. రాహుల్ దేశానికి కాబోయే ప్రధాని అని, ఆయన్ను లాంచ్ చేయాల్సిన అవసరం లేదని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మోదీ తర్వాత ఎవరిని లాంచ్ చేయాలా అని బీజేపీయే వెతుకుతోందని ఎద్దేవా చేశారు. విపక్షాలను బీజేపీ శత్రువుల్లా చూస్తోందంటూ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మండిపడ్డారు. భారత్ సమ్మిట్ నిర్వహణకు కేంద్ర ప్రభుత్వమే అనుమతిని ఇచ్చిందని, విదేశీ ప్రతినిధులకు వీసాలూ మంజూరు చేస్తోందని, అటువంటప్పుడు ఇది భారత్ వ్యతిరేక సమ్మిట్ ఎలా అవుతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రశ్నించారు.

70 దేశాలు.. వెయ్యి మంది ప్రతినిధులు

దేశ స్వాతంత్ర్య 80వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సదస్సుకు సుమారు 70 దేశాల నుంచి దాదాపు 1000 మంది రాజకీయ నాయకులు, విధాన నిర్ణేతలు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ నిపుణులు హాజరుకానున్నారు. వీరిలో 315 మంది విదేశీ ప్రతినిధులు. సదస్సులో భాగంగా అంతర్జాతీయ స్థాయిలో 12 ప్యానెల్స్‌తోపాటు 8 ప్రత్యేక చర్చలు నిర్వహించనున్నారు. తెలంగాణ అభివృద్ధి నుంచి ప్రపంచ రాజకీయాల వరకూ చర్చకు రానున్నాయి. ఏఐ, ఆర్థిక న్యాయం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, ఎన్నికల పారదర్శకత వంటి పలు కీలక అంశాలపై చర్చలు సాగనున్నాయి. శుక్రవారం ఉదయం తెలంగాణ రైజింగ్ వేదికపై పట్టణాభివృద్ధి, ఆర్థిక న్యాయంపై రెండు చర్చలు జరగనున్నాయి. పట్టణాభివృద్ధి ప్యానెల్‌కు మాజీ ఎంపీ దివ్య స్పందన, ఆర్థిక న్యాయ ప్యానెల్‌కు ప్రొఫెసర్ అమీర్ ఉల్లాఖాన్ నేతృత్వం వహించనున్నారు. ఈ చర్చల్లో మంత్రి శ్రీధర్‌బాబు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ వెంకట్ బల్మూర్, ఆర్థికవేత్త రతిన్ రాయ్ తదితరులు పాల్గొంటారు. మధ్యాహ్నం సామాజిక న్యాయం, సంక్షేమ విధానాలపై జరిగే ప్యానెల్స్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, ప్రొఫెసర్ కంచ ఐలయ్య, శాంతా సిన్హా తదితరులు పాల్గొంటారు. అదే రోజు అంతర్జాతీయ వేదికపై ఏఐ, క్లౌడ్ క్యాపిటలిజం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, యువత రాజకీయాలు, వాతావరణ మార్పులు, అంతర్జాతీయ సంస్థల సంస్కరణలు, మహిళా హక్కులపై చర్చలు జరగనున్నాయి. ప్రముఖ ఆర్థికవేత్త థామస్ పికెటీ, ప్రొఫెసర్ జయతి ఘోష్, నెదర్లాండ్స్ మాజీ విదేశాంగ మంత్రి బెర్ట్ కోయెండర్స్, కేంద్ర మాజీ మంత్రి ఆనంద్ శర్మ, కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి తదితరులు పాల్గొంటారు. శనివారం సహకార సమాఖ్య విధానం, సంస్కృతి-సమాజం అంశాలపై చర్చలు నిర్వహించనున్నారు. అనంతరం యువత, క్రీడలు, రాజకీయాలు, ఎన్నికల సమగ్రతపై జరిగే ప్యానెల్స్‌లో మంత్రి అజారుద్దీన్, రెజ్లర్, ఎమ్మెల్యే వినేశ్ ఫొగాట్, ఎంపీ శశికాంత్ సెంథిల్ తదితరులు పాల్గొంటారు. సమావేశాల్లో కాంగ్రెస్ ఎంపీలు ప్రవీణ్ చక్రవర్తి, సచిన్ పైలట్, మనీష్ తివారీ, పవన్ ఖేరా తదితరులు మోడరేటర్లుగా వ్యవహరించనున్నారు. ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు సంగిత బరువా పిషోరోటి, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు మీడియా భవిష్యత్తుపై జరిగే చర్చలో పాల్గొంటారు. అదేరోజు సాయంత్రం 3గంటలకు జరిగే ముగింపు సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి స్వాగత ప్రసంగాలు చేయనుండగా.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కీలక ప్రసంగాలు చేస్తారు. శనివారం ముగింపు సదస్సులో రాహుల్ గాంధీ పాల్గొననున్నారు.

మోదీ సర్కారుపై ఎడిటర్స్ గిల్డ్ తీవ్ర విమర్శలు

నార్వే జర్నలిస్టు హెలా వీసా రద్దు నేపథ్యంలో మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ప్రశ్నలంటే ప్రభుత్వానికి ఎందుకంత భయమని కాంగ్రెస్ నిలదీసింది. ఎడిటర్స్ గిల్డ్ స్పందిస్తూ.. ఇటువంటి చర్యలు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ ప్రతిష్ఠకు తీవ్ర నష్టం చేకూరుస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది. 'భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ దేశ రాజ్యాంగంలో ఒక ప్రాథమిక హక్కుగా ఉంది. ఏ ప్రజాస్వామ్య వ్యవస్థ ఉనికిలో ఉండాలన్నా అది తప్పనిసరి. హెలాకు ఇచ్చిన వీసాను రద్దు చేయటానికి కారణాలేమిటో ప్రభుత్వం వెల్లడించాలి. ఇప్పటికైనా ఆమె వీసాను పునరుద్ధరించి సదస్సులో పాల్గొనే అవకాశం కల్పించాలి' అని డిమాండ్ చేసింది. సీనియర్ జర్నలిస్టు, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరిక ఘోష్ స్పందిస్తూ.. 'ప్రశ్నలు అడుగుతున్నందుకుగాను ఓ జర్నలిస్టు వీసాను రద్దు చేస్తారు.. విదేశాలకు వెళ్లి ప్రజాస్వామ్యం గురించి మాత్రం ఉపన్యాసాలు ఇస్తుంటారు. నరేంద్ర మోదీ, అమిత్‌షా ఇది సిగ్గుచేటు' అని పేర్కొన్నారు.

ఇప్పుడంతా ఇన్‌స్టా రీల్సే

మీడియాలో వచ్చిన సమూల మార్పులకు నేనే సాక్షిని

ఇప్పుడు ఎక్కడ చూసినా వార్తా విశ్లేషకులే ఉంటున్నారు

మీడియాతో నాది సుదీర్ఘకాల సన్నిహిత అనుబంధం

జర్నలిస్టులతో దివాలీ మిలన్ సమావేశంలో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ : మీడియా రంగంలో గత కొన్ని దశాబ్దాల్లో వచ్చిన సమూల మార్పులకు తానే ప్రత్యక్ష సాక్షిని అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. గతంలో మీడియాలో వార్తలు రావాలంటే ప్రెస్ నోట్‌లు పంపేవారమని, ఇప్పుడు వార్తలన్నీ ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌లోనే తెలిసిపోతున్నాయని తెలిపారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో గురువారం నిర్వహించిన 'దివాలీ మిలన్' కార్యక్రమంలో ఆయన జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు. జర్నలిస్టులతో తనకు ఉన్న సన్నిహిత సంబంధాలను గుర్తుచేసుకున్నారు. 'బీజేపీలో చేరిన కొత్తలో పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం జరిగితే నేనే కుర్చీలు వేసేవాడిని. ఢిల్లీకి వచ్చిన తర్వాత కూడా ఆ పని చేశాను. 1990ల్లో పార్టీ నిర్వహించిన రెండు ప్రధాన యాత్రల సమయంలో మీడియాతో సమన్వయం చేసే బాధ్యతను నేనే నిర్వహించాను. ఆ కాలంలో మీడియా సంస్థలకు వార్తలు పంపేందుకు ఫ్యాక్స్ యంత్రాల కోసం వెదికేవాళ్లం. ఇప్పుడు ఓబీ వ్యాన్లు కూడా పోయాయి. చేతిలోని స్మార్ట్ ఫోనే ఓబీ వ్యాన్‌గా మారిపోయింది. దేశంలో గతంలో గల్లీకి ఒక క్రికెట్ నిపుణుడు ఉండేవాడు. బ్యాటింగ్ ఎలా చేయాలో సచిన్ టెండుల్కర్‌కు కూడా ఉచిత సలహాలు ఇచ్చేవారు. ఇప్పుడు ఎక్కడ చూసినా వార్తా విశ్లేషకులే ఉంటున్నారు. ఎవరికి వారు సొంత చానల్, పాడ్‌కాస్ట్‌లు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం మీడియా రంగంలో నాకు మొదటి నుంచీ పరిచయం ఉన్న పాత జర్నలిస్టు మిత్రులు కొంతమందే ఉన్నారు. చాలామంది కొత్తవాళ్లు ఈ రంగంలోకి వచ్చారు. నిజంగా వర్కింగ్ జర్నలిస్టుల విధి నిర్వహణ కత్తిమీద సామే. ప్రకృతి విపత్తులు జరిగినప్పుడు అందరూ అక్కడి నుంచి దూరంగా వెళ్లిపోవాలని చూస్తే.. ఫీల్డ్ జర్నలిస్టులు ప్రాణాలను పణంగా పెట్టి ప్రమాదాలకు ఎదురెళ్తారు. దేశంలోని అన్ని కుటుంబాలు పండుగల సమయంలో సంతోషంగా గడుపుతుంటే.. జర్నలిస్టులు బ్రేకింగ్ న్యూస్ కోసం కష్టపడుతుంటారు' అని మోదీ పేర్కొన్నారు.

నా గల్లా పట్టుకొని స్వీట్స్ అడిగారు..

'2001లో నన్ను గుజరాత్ సీఎంగా పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఆ విషయం పార్టీలోని ఒకరిద్దరు పెద్దలకు మాత్రమే తెలుసు. కానీ, ఒకరోజు కొందరు జర్నలిస్టులు నా గదిలోకి వచ్చి శుభాకాంక్షలు తె లిపారు. వారిలో ప్రభావవంతమైన మహిళా బృందం ఉండేది. వాళ్లు అభిమానంగా నా గల్లా పట్టుకొని మరీ స్వీట్లు అడిగారు. స్వీట్లు ఎందుకని నేను ప్రశ్నిస్తే.. సీఎంగా ఎంపికైనందుకు అని చెప్పా రు. ఆ విషయం తెలియదని చెప్పినా వాళ్లు నమ్మలేదు. ఇక విషయం బయటకు పొక్కింది కదా అని అందరికీ స్వీట్లు పంచాను' అని మోదీ వివరించారు. కాగా, కాంగ్రెస్ సీనియర్ నేత, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చీఫ్ శామ్ పిట్రోడాకు ప్రధాని మోదీ గురువారం దీపావళి, గుజరాత్ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. తన గురించి పిట్రోడా సానుకూల వ్యాఖ్యలు చేయడంతో మోదీ శుభాకాంక్షలతో స్పందించారు.

అధికారం పోయినా ఆ మత్తులోనే ఉన్నారు

కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ, ప్రతిపక్షాలపై ప్రధాని మోదీ పరోక్ష విమర్శలు

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ రాజ్యాంగ ప్రతిని పట్టుకొని తిరగటంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాహుల్‌గాంధీ పేరును ప్రస్తావించకుండానే ఆయనపై సెటైర్లు వేశారు. ఒక జాతీయ వార్తా సంస్థ గురువారం నిర్వహించిన 'కిసాన్ తక్ భారత్ అగ్రికల్చర్ కాన్‌క్లేవ్'లో మోదీ మాట్లాడారు. 'ఈ మధ్యకాలంలో కొందరు తమ జేబుల్లో నుంచి తరచూ రాజ్యాంగ ప్రతులను తీసి చూపిస్తున్నారు. అలా రాజ్యాంగం, ప్రజాస్వామ్యం వారి జేబుల్లోనే ఉన్నాయని వారు భావిస్తున్నారు. అధికారంలో లేకపోయినా అదే అధికార మత్తులో ఉంటున్నారు. నేను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన ఒక విషయాన్ని గుర్తుచేస్తాను. అప్పుడు ఆర్థిక ప్రగతి పనితనంలో గుజరాత్ దేశంలో నంబర్ వన్ రాష్ట్రంగా నిలిచింది. ఈ విషయాన్ని ఒక మాజీ ప్రధానమంత్రి పేరుతో ఉన్న సంస్థే అధ్యయనం చేసి చెప్పింది. కానీ, ఆ సంస్థ రిపోర్టును ప్రచురించటానికి నాటి కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోలేదు. రిపోర్టును మార్చాలని పరిశోధకులపై ఒత్తిడి తెచ్చింది. ఈ అధికార అహం వారికి చాలాకాలంగా ఉ ంది' అని విమర్శించారు. భూమాతను రక్షించుకోవాలంటే రైతులు ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించి.. ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

ఐఐటీ ఖరగ్‌పూర్‌లో పీజీ వైద్య కోర్సులు

దేశంలోనే పీజీ మెడికల్ విద్యను ప్రవేశపెట్టిన తొలి ఐఐటీగా రికార్డు

న్యూఢిల్లీ : భారత ఉన్నత విద్య, ఆరోగ్య రంగాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశంలో పోస్టు గ్రాడ్యుయేట్ (ఎండీ) మెడికల్ కోర్సులను ప్రవేశపెట్టిన తొలి ఐఐటీగా ఖరగ్‌పూర్-ఐఐటీ నిలిచింది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఈ కోర్సులను ప్రారంభించేందుకు నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) ఆమోదం లభించింది. ఐఐటీ ఖరగ్‌పూర్‌కు చెందిన డాక్టర్ బీసీ రాయ్ మల్టీ స్పెషాలిటీ మెడికల్ రిసెర్చ్ సెంటర్‌లో మొత్తం 12 సీట్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఎండీ జనరల్ మెడిసి న్, రేడియాలజీ, ఫిజియాలజీ, పాథాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, బయోకెమిస్ట్రీ విభాగాల్లో ఒక్కో స్పెషలైజేషన్‌లో రెండు సీట్లు చొప్పున కేటాయించారు. నీట్ పీజీ-2026 ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ద్వారా ఈ సీట్లను భర్తీ చేయనున్నారు. రెండో విడత కౌన్సెలింగ్‌లో అభ్యర్థులకు ఈ 12 సీట్లు అందుబాటులో ఉంటాయి. పీజీ మెడికల్ విద్యలో ఐఐటీ వ్యవస్థను విస్తరించడంతో పాటు సాంప్రదాయ వైద్యవిద్యకు ఇంజనీరింగ్, కృత్రి మ మేధ (ఏఐ), బయో మెడికల్ సైన్సెస్ పరిశోధనలను అనుసంధానించడమే ఈ నిర్ణయం కీలక ఉద్దే శం. ఇది వైద్యులు కేవలం చికిత్సకే పరిమితం కాకుం డా.. భవిష్యత్తులో ఆరోగ్య రంగంలో ఎదురయ్యే సవాళ్లను టెక్నాలజీ, శాస్త్రీయ పరిశోధనలు ఏ విధంగా పరిష్కరించగలవో అన్వేషించడానికి వీలు కల్పిస్తుంది. 1951లో దేశంలోనే మొదటి ఐఐటీగా ప్రారంభించిన ఐఐటీ.. ఇప్పుడు పీజీ మెడికల్ కోర్సులను ప్రవేశపెట్టి న దేశంలోనే తొలి ఐఐటీగానూ నిలవడం గమనార్హం.

కేజ్రీవాల్‌కు బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపు

మొహాలీ : ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వచ్చాయి. తమకు రూ.7 కోట్లు ఇవ్వాలని, లేదంటే కేజ్రీవాల్‌తోపాటు ఆయన కూతురు హర్షితా కేజ్రీవాల్‌ను చంపేస్తామంటూ హెచ్చరిక జారీ చేశారు. ఈ మేరకు ఢిల్లీకి చెందిన ఆప్ ఎమ్మెల్యే జర్నైల్‌సింగ్‌కు ఆగంతకుడు ఫోన్ చేయడంతోపాటు వాట్సప్‌పకు మెసేజ్ కూడా పంపించాడు. దీనిపై జర్నైల్‌సింగ్ మొహాలీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 6వ తేదీన బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యుడిగా చెప్పుకొంటూ ఓ వ్యక్తి తనకు ఈ బెదిరింపు కాల్, వాట్సాప్ మెసేజ్ చేశాడని తెలిపారు.

మా అమ్మ వాస్తవాలు చెబితే అబద్ధాలంటారా..?

బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లే తప్పుడు ప్రచారం చేశాయి: ప్రియాంక

వయనాడ్ : కాంగ్రెస్ అగ్రనేత, తన తల్లి సోనియా గాంధీ ఆత్మకథ ('బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్') పుస్తకంపై బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలపై ఆ పార్టీ ఎంపీ ప్రియాంకాగాంధీ మండిపడ్డారు. తన తల్లిపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ చాలా ఏళ్లుగా తప్పుడు ప్రచారాలు చేశాయని.. ఇప్పుడు ఆమె ఓ పుస్తకం ద్వారా తన అనుభవాలు, వాస్తవాలను వెల్లడిస్తుంటే వాటిని అబద్ధాలుగా చిత్రీకరిస్తున్నాయని మండిపడ్డారు. తన గురించి చెప్పుకొనే హక్కు ఆమెకు ఉ ందన్నారు. కేరళలోని వయనాడ్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'తన జీవితంలో ఎక్కువ కాలం భారత్‌లోనే గడిపిన మా అమ్మపై బీజేపీ, ఆర్ఎస్ఎస్, కొన్ని పార్టీలు అబద్ధాలతో తప్పుడు ప్రచారం చేశాయి. ఇన్నాళ్లూ ఆమె మౌనంగానే ఉండిపోయారు. ఇప్పుడు ఆమె నిజం చెబుతున్నారు. ఏదేమైనా వాళ్లు కూడా ఆమె పుస్తకాన్ని చదువుతున్నందుకు సంతోషంగా ఉంది' అని ప్రియాంక వ్యాఖ్యానించారు. కాగా, సోనియా ఆత్మకథ పుస్తకం ఓ అసత్యాల పుట్ట అని.. అందులో అన్నీ అబద్ధాలే ఉన్నాయని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు మనవడు, బీజేపీ తెలంగాణ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ విమర్శించారు.

నా జీవితం తెరిచిన పుస్తకం: డీకే శివకుమార్

సిద్ధరామయ్య సహా ఎవరికీ చెడు తలపెట్టనని స్పష్టీకరణ

మైసూరు: తన జీవితం ఒక తెరిచిన పుస్తకమని, అందులో దాచడానికి రహస్యాలేమీ లేవని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సహా తాను ఎవరికీ కీడు తలపెట్టబోనని ఆయన పేర్కొన్నారు. మైసూరులో తన జీవిత చరిత్ర 'చలిసువ బండె డీకే శివకుమార్' పుస్తకావిష్కరణ సభలో ఆయన ప్రసంగించారు. "నేను సిద్ధరామయ్యతో కలిసి పనిచేశాను. ఆయనకు గానీ, మరెవరికీ గానీ నేను చెడు కోరుకోను. ఇతరులకు హాని తలపెట్టే వ్యక్తిని నేను కాదు, భవిష్యత్తులోనూ అలా చేయను. ఇదే నా నిబద్ధత" అని శివకుమార్ వివరించారు. మానవత్వమే అన్నింటికన్నా ముఖ్యమని, అన్ని కులాలు, మతాల ప్రజలను తాము ప్రేమిస్తామని, గౌరవిస్తామని తెలిపారు. తన ఎదుగుదలను ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని, అయితే విమర్శలకు తాను వెరవబోనని స్పష్టం చేశారు. గతంలో కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామితో రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీ ఆయనతో పొత్తు పెట్టుకోవాలని నిర్ణయించినప్పుడు ఆయనను ఇబ్బంది పెట్టకుండా, మద్దతుగా నిలిచేందుకే ప్రయత్నించానని గుర్తుచేశారు. "మనం చేసే పనిని మన మనస్సాక్షి అంగీకరిస్తే చాలు" అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి లేదా కేబినెట్ మంత్రి పదవులు చేపట్టడం కంటే, 48 ఏళ్ల వయసులో మైసూరు ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ పట్టా అందుకోవడం తన జీవితంలో అత్యంత సంతోషకరమైన క్షణమని శివకుమార్ పేర్కొన్నారు. కష్టకాలంలో జైలులో ఉన్నప్పుడు కూడా తాను ఆత్మవిశ్వాసం కోల్పోలేదని, పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకువస్తాననే నమ్మకంతో పనిచేశానని తెలిపారు. యువత అదృష్టాన్ని నమ్ముకోకుండా కష్టం, క్రమశిక్షణపై ఆధారపడాలని హితవు పలికారు. విమర్శలు కాలక్రమేణా కనుమరుగవుతాయని, కానీ మనం చేసిన పనులే శాశ్వతంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.

18న కేంద్ర మంత్రులతో మోదీ కీలక భేటీ!

పార్లమెంట్ సమావేశాల ఎజెండా, కీలక బిల్లులపై చర్చ

క్యాబినెట్ విస్తరణ, మంత్రుల శాఖల్లో మార్పులపై కూడా..

న్యూఢిల్లీ : పార్లమెంట్ సమావేశాల నిర్వహణ, కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ప్రధాని నరేంద్ర మోదీ కసరత్తు ముమ్మరం చేశారు. అందులో భాగంగా ఈ నెల 18న కేంద్ర మంత్రులతో ప్రత్యేకంగా భేటీ ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించి ఇప్పటికే కేంద్ర మంత్రులకు ప్రధాని కార్యాలయం నుంచి సమాచారం అందింది. అయితే సమావేశ ఎజెండా ఏమిటన్నది చెప్పలేదని.. కేవలం ప్రధాని మోదీతో విందు సమావేశమని మాత్రమే సమాచారం ఇచ్చారని తెలిసింది. పేరుకు ఇది విందు సమావేశమని చెబుతున్నా.. కీలక అంశాలపై చర్చిం చే అవకాశం ఉందని సమాచారం. ప్రధాని మోదీ మూడు రోజుల పర్యటన నిమిత్తం సో మవారం మనీలాకు వెళ్లనున్నారు. అక్కడినుంచి 18న తిరిగి రాగానే మంత్రులతో భేటీ జరగనుంది. ఈ నెలాఖరులో పార్లమెంటు సమావేశాలు నిర్వహించనున్న నేపథ్యంలో.. దానికంటే ముందే కేంద్ర మంత్రివర్గ విస్తరణ లేదా పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని భావిస్తున్నట్టు సమాచారం. నిబంధనల ప్రకారం కేంద్ర క్యాబినెట్‌లో గరిష్ఠంగా 81 మంది మంత్రులు ఉండవచ్చు. ప్రస్తుతం మంత్రివర్గంలో 29 మంది క్యాబినెట్ హోదా, ఐదుగురు స్వతంత్ర హోదా కలిగిన సహాయ మంత్రులు, 34 మంది సహాయ మంత్రులు కలిపి.. 68 మంది ఉన్నారు. నిజానికి కేంద్ర మంత్రివర్గంలో ఎప్పుడూ సుమారు 75 మంది మంత్రులు ఉంటుంటారు. ఇక క్యాబినెట్ హోదా మంత్రుల్లో 12 మంది ఒకటి కంటే ఎక్కువ శాఖల బాధ్యతలను నిర్వహి స్తున్నారు. అదనంగా ఉన్న శాఖలను వారి నుంచి తొలగిం చి, కొత్తవారికి ఇచ్చే అవకాశం ఉందని సమాచారం.

ప్రత్యేక సమావేశాలా? శీతాకాల సమావేశాలా?

నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లుపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని మోదీ ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. నిజానికి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసి దాదాపుగా 96 రోజులు అవుతున్నా ఇప్పటికీ ప్రోరోగ్ చేయలేదు. ఈనెల 20 తర్వాత మూడు రోజులపాటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి.. తర్వాత 30వ తేదీ నుంచి శీతాకాల సమావేశాలు చేపట్టాలనే ప్రతిపాదన ఉన్నట్టు సమాచారం.

ఎన్విడియా సీఈవో జెన్సన్ రాజీనామా

మరో మహిళతో వివాహేతర బంధం ఆరోపణల నేపథ్యంలో తప్పుకొన్న జెన్సన్ హువాంగ్

తాత్కాలిక సీఈవోగా కొలెటె క్రెస్

ఎన్విడియా హెల్త్‌కేర్ విభాగం ఉపాధ్యక్షురాలు కింబర్లీ పావెల్‌తోనూ జెన్సన్‌కు 'బంధం'!

న్యూయార్క్‌టైమ్స్ పత్రికలో కథనం

జెన్సన్-అలిస్ 'బంధం' ఆమె భర్తకూ తెలుసు!

జెన్సన్‌ను సీఈవోగా తొలగిస్తే నేను చేర్చుకుంటా : టెస్లా అధినేత ఎలాన్ మస్క్

బీజింగ్‌కు వెళ్లిపోయిన అలిస్ హువాంగ్?

హాంకాంగ్ పాస్‌పోర్టుతో 8 సార్లు తైవాన్‌కు..

హాంకాంగ్: ఎన్విడియా సంస్థ సీఈవో జెన్సన్ హువాంగ్ తన పదవికి రాజీనామా చేశారు. ఆయనకు ఎన్విడియాలోనే హెల్త్‌కేర్ విభాగం ఉపాధ్యక్షురాలిగా పనిచేస్తున్న కింబర్లీ పావెల్‌తోనూ వివాహేతర సంబంధం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో జాతీయ భద్రతకు సంబంధించిన ఆందోళనలు వ్యక్తమవడంతో గురువారం జెన్సన్ రాజీనామా చేశారు. ఆయన స్థానంలో తాత్కాలిక సీఈవోగా కొలెటె క్రెస్‌ను నియమిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. ఆమె ప్రస్తుతం కంపెనీకి కార్యనిర్వాహక ఉపాధ్యక్షురాలిగా పనిచేస్తున్నారు. కాగా, చైనా గూఢచారి అని ఆరోపణలు ఉన్న అలిస్ హువాంగ్‌తో జెన్సన్ వివాహేతర సంబంధం ఇప్పటికే వివాదాస్పదంగా మారగా.. తాజాగా ఆయనపై మరో ఆరోపణ వెలుగులోకి వచ్చింది. ఎన్విడియాలో హెల్త్‌కేర్ విభాగం ఉపాధ్యక్షురాలిగా పనిచేస్తున్న కింబర్లీ పావెల్(48)తో కూడా వివాహేతర సంబంధం ఉన్నట్లు న్యూయార్క్ టైమ్స్ కథనం వెల్లడించింది. శాన్‌జోస్‌లో జరిగిన ఎన్విడియా సదస్సు సందర్భంగా ఓ హోటల్‌లో హువాంగ్, పావెల్ సన్నిహితంగా ఉన్న దృశ్యాలను వీడియో తీసినట్లు మాజీ ఉద్యోగులు తెలిపారని పేర్కొంది. అయితే ఆ వీడియోను తాము స్వయంగా చూడలేదని పత్రిక స్పష్టం చేసింది. కింబర్లీ పావెల్ 2008లో ఎన్విడియాలో చేరారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎన్విడియా హెల్త్‌కేర్ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారు. ఆమె కూడా వివాహితురాలేనని కథనం పేర్కొంది. కాగా, సీఈవోకు నేరుగా రిపోర్టు చేసే ఉన్నతాధికారిణితో సంబంధం ఉన్నట్లు వస్తున్న ఆరోపణలు తీవ్ర దుమారం రేపాయి. జెన్సన్‌కు మరో మహిళతో సంబంధం, ఆయన రాజీనామా నేపథ్యంలో అమెరికా దిగ్గజ చిప్‌ల తయారీ సంస్థ ఎన్విడియా షేర్లు గురువారం ప్రిమార్కెట్ ట్రేడింగ్‌లో 10శాతం మేర పతనమయ్యాయి.

అలిస్ భర్తకు ముందే తెలుసు!

జెన్సన్‌తో అలిస్‌కు ఉన్న బంధం గురించి ఆమె భర్త కాంగ్‌కు ముందే తెలుసట! అంతేకాదు.. జెన్సన్‌కు అలిస్‌ను పరిచయం చేసిందే కాంగ్ కావడం ఈ వ్యవహారంలో మరో విశేషం. దాదాపు పదేళ్లుగా జెన్సన్‌తో పరిచయం ఉన్న కాంగ్.. తన భార్యతో ఆయనకు ఏర్పడిన వివాహేతర బంధం రెండేళ్లుగా కొనసాగుతున్నట్లు అంగీకరించారని 'వాల్‌స్ట్రీట్ జర్నల్' కథనం వెల్లడించింది. వీరిద్దరి బంధంపై తన సన్నిహితుల వద్ద కాంగ్ అప్పుడప్పుడు సరదాగా వ్యాఖ్యానించేవాడని పేర్కొంది. తన భార్య జెన్సన్‌కు వ్యక్తిగత సహాయకురాలి (పీఏ)గా వ్యవహరిస్తోందని జోకులు వేసేవాడని తెలిపింది. మరోవైపు, జెన్సన్‌తో అలిస్‌కు ఉన్న సంబంధాలు, ఆమె భర్తతో కలిసి సాగించిన వ్యాపార కార్యకలాపాలు ఇప్పుడు అమెరికా, సింగపూర్ దర్యాప్తు సంస్థల పరిశీలనలో ఉ న్నాయి.

జెన్సన్‌ను నేను చేర్చుకుంటా: మస్క్

జెన్సన్ హువాంగ్‌ను సీఈవో పదవి నుంచి తప్పించాలని ఎన్విడియా బోర్డు యోచిస్తున్నట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. ఈ నేపథ్యంలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు చేశారు. జెన్సన్‌ను తొలగిస్తే.. తన కంపెనీలో నియమించుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

బీజింగ్‌లోనే అలిస్..!

చైనా గూఢచారిగా అనుమానిస్తున్న అలిస్ హువాంగ్ స్వదేశానికి తిరిగి వెళ్లి, ప్రస్తుతం బీజింగ్‌లో నివసిస్తున్నట్లు బ్లూమ్‌బెర్గ్ కథనం వెల్లడించింది. మెగాస్పీడ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకురాలైన అలిస్ హువాంగ్ కదలికలపై భద్రతా వర్గాలకు సమాచారం ఉందని, అయితే ఆమె ఎప్పుడు, ఎందుకు బీజింగ్‌కు వెళ్లారన్నది స్పష్టంగా తెలియలేదని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ తెలిపింది.

హాంకాంగ్ పాస్‌పోర్టుతో 8 సార్లు తైవాన్‌కి..!

అలిస్ హువాంగ్‌కు సంబంధించి మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఆమె 2024, 2025 సంవత్సరాల్లో ఎనిమిదిసార్లు తమ దేశంలోకి వచ్చినట్లు తైవాన్ ప్రభుత్వం వెల్లడించింది. హాంకాంగ్ పాస్‌పోర్టుతో సాధారణ వ్యాపార సందర్శకురాలిగా అలిస్ తైవాన్‌కు వచ్చారని ఆ దేశ మంత్రి చియు చుయ్‌చెంగ్ పార్లమెంటులో వెల్లడించారు. 2024లో మూడు సార్లు, 2025లో ఐదు సార్లు ఆమె తైవాన్‌ను సందర్శించినట్లు ఇమ్మిగ్రేషన్ రికార్డులు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. ఈ ఏడాది ఆమె తైవాన్‌లోకి ప్రవేశించినట్లు రికార్డులు లేవన్నారు. అలిస్ హువాంగ్ పర్యటనలపై 2024లోనే అమెరికా అధికారులు తైవాన్‌ను అప్రమత్తం చేసినట్లు న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రచురించింది. అయితే, తమ కౌన్సిల్‌కు అలాంటి సమాచారం అందలేదని చియు స్పష్టం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై తైవాన్ భద్రతా సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయి. ఆమె ప్రవేశ అనుమతిని రద్దు చేసినట్లు ఇమ్మిగ్రేషన్ అధికారులు వెల్లడించారు.

న్యూఢిల్లీలో ఆర్టిఫిషియల్ రెయిన్

న్యూఢిల్లీ : దేశ రాజధాని దిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు ఐఐటీ కాన్పూర్? కీలక నిర్ణయం తీసుకుంది. దిల్లీలో మరోసారి కృత్రిమ వర్షం (క్లౌడ్ సీడింగ్) సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రస్తుత వాతావరణంలో మేఘాలు ఏర్పడటానికి, వర్షం కురవడానికి సరిపడా తేమ ఉందో లేదో అంచనా వేసేందుకు ఈ పరిశీలన జరుగుతోందని ఐఐటీ వర్గాలు తెలిపాయి. అనుకూలమైన తేమ పరిస్థితులను సంస్థ నిర్ధరించుకున్న తర్వాతే ఈ ఆపరేషన్‌పై తుది నిర్ణయం తీసుకుంటారని చెప్పాయి. ఈ ఆపరేషన్ కోసం విమానం సిద్ధంగా ఉందని, అనుమతులు రాగానే ఇది దిల్లీ నుంచే టేకాఫ్ అవుతుందని అధికారులు వెల్లడించారు.దీపావళి వేడుకల అనంతరం దిల్లీలో వాయు కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుంది. ఉష్ణోగ్రతలు పడిపోవడం, దట్టమైన పొగమంచు కమ్మేయడంతో కాలుష్య తీవ్రత మరింత పెరిగింది. రాష్ట్రవ్యాప్తంగా వాటర్ స్ప్రింక్లర్లను ఉ పయోగించి, సూక్ష్మ కణాల ప్రభావాన్ని తగ్గించడానికి దిల్లీ ప్రభుత్వం కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకుంటోంది. బుధవారం ఉదయం 7 గంటలకు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (రికార్డు చేసిన గణాంకాల ప్రకారం దిల్లీలో సగటు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 299 పూర్? కేటగిరీగా నమోదైంది.సగటు మెరుగ్గా కనిపిస్తున్నప్పటికీ, దిల్లీలోని పలు కీలక ప్రాంతాల్లో గాలి నాణ్యత 'అత్యంత అధ్వాన్నం' కేటగిరీలోనే కొనసాగుతోంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం, ఛావ్లాలో అత్యధికంగా 396 ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైంది. ఆ తర్వాతి స్థానాల్లో చాందినీ చౌక్ (379), (375), దిల్లీ (375), నార్త్ క్యాంపస్ (374), (367), బురారీ క్రాసింగ్ (362), పూసా (359), నరేలా (352), జాఫర్‌పూర్ (351), ద్వారక (350), మథుర రోడ్ (348), పంజాబీ బాగ్ (341), (339), అయా నగర్ (337), తల్కటోరా గార్డెన్ (331) ఉన్నాయి.రాజధానిలోని మరికొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత 'పేలవమైన' విభాగంలోనే కొనసాగింది. రోహిణిలో 298, అశోక్ విహార్‌లో 298, ద్వారక-సెక్టార్ 8లో 295, జరోడా కలాన్‌లో 289, ఇగ్నో మైదాన్ గర్హిలో 287, ఎఐఎ విమానాశ్రయం (ం3) వద్ద 282, అలీపూర్‌లో 279, ఉత్తమ్ నగర్‌లో 259 నమోదయ్యాయి. ఈ విభాగంలో లోధి రోడ్ వద్ద అత్యల్పంగా 203 నమోదైంది.ముందుగా శాస్త్రవేత్తలు కృత్రిమ వర్షానికి అనువైన మేఘాలను గుర్తిస్తారు. అందులో సరిపడా తేమ ఉ ంటుంది. కానీ, వర్షాలు కురిసేందుకు అనువైన పరిస్థితులు ఉండవు. అలాంటి సందర్భంలోనే సిల్వర్ అయోడైడ్, పొటాషియం అయోడైడ్ లాంటి రసాయన ఉత్ప్రేరకాలను మేఘాలపై చల్లి క్లౌడ్ సీడింగ్ ప్రక్రియను చేపడతారు. ఇవి మేఘాల్లోని తేమను కరిగించి, వర్షపు బిందువుల రూపంలో కింద పడేందుకు సహకరిస్తాయి. ఇందుకు కొన్ని సార్లు పొడి మంచును కూడా వినియోగిస్తారు. దీనివల్ల మేఘాలు చల్లబడి వర్షం కురిసేందుకు వీలుంటుంది.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

24వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

కోదాడ నియోజకవర్గంలో 5,500 ఇందిరమ్మ ఇండ్లు

మంజూరు చేశాం : ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



ప్రజా దీవెన,కోదాడ: పట్టణంలోని 24వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, స్థానిక వార్డు కౌన్సిలర్ చలపాటి శివకృష్ణలతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద, నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. కోదాడ నియోజకవర్గానికి మొత్తం 5,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు వెల్లడించారు.

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకునేలా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, ఎమ్మార్వో సంతోష్ కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబడి కర్ర శ్రీనివాసరావు, కంధరబోయిన వీరస్వామి వాడపల్లి రంగమ్మ, కందుల కోటేశ్వరరావు, అంబటి కర్ర వెంకటేష్, ఉపేందర్, వీరారెడ్డి, తూనం కృష్ణ, గురుమూర్తి, ఉప్పగండ్ల శ్రీనివాస్ స్థానికప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి తండా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే



ప్రజా దీవెన, కోదాడ: కూచిపూడి తండా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని కోదాడ నియోజకవర్గ శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి అన్నారు మండలం పరిధిలోని కూచిపూడి తండాలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ మహిళా సంఘం భవనాన్ని స్థానిక సర్పంచ్ హాజీ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ఆమె ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళా సంఘాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని తెలిపారు మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున బ్యాంకుల ద్వారా రుణాలు అందజేసి వారి ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఆమె తెలిపారు . మహిళా సంఘాల సమావేశాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు, వివిధ అభివృద్ధి కార్యకలాపాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి

లో వోల్టేజ్ సమస్యకు స్టేషన్ ద్వారా పరిష్కారం: ఎమ్మెల్యే



ప్రజా దీవెన, కోదాడ : కూచిపూడి పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు కృషి చేస్తున్నట్లు కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి అన్నారు మండలం పరిధిలోని కూచిపూడి గ్రామంలో రూ. 2.80 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను కూచిపూడి గ్రామ సర్పంచ్ కాసాని సంధ్యా వెంకటేశ్వర్లు లతో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడంతో కూచిపూడి, కాపుగల్లు, యతిరాజాపురం తండా పరిధిలోని ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. ముఖ్యంగా చాలాకాలంగా ఎదురవుతున్న లో ఓల్టేజ్ సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు గృహ, వ్యవసాయ విద్యుత్ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ సబ్‌స్టేషన్ పరిధిలో మొత్తం 1,140 గృహ విద్యుత్ కనెక్షన్లు, 1,184 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. రైతులకు సాగు అవసరాలకు, ప్రజలకు గృహ అవసరాలకు నిరంతరాయంగా మెరుగైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలి

నల్లగొండ కలెక్టర్ చంద్రశేఖర్



ప్రజా దీవెన, మునుగోడు: రైతులందరూ సహకరిస్తేనే భూ స మస్యలకు పరిష్కారం దొరుకు తుందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశే ఖర్ అన్నారు.గురువారం ఆయ న నల్గొండ జిల్లామునుగోడు మం డలం సింగారం గ్రామంలో భూ ముల రీ సర్వే పై జారీ చేసిన నో టీసులకు వచ్చిన అభ్యంతరాల పరిష్కారానికై నిర్వహించిన గ్రా మ సభకు హాజరయ్యారు. గ్రా మంలో మొత్తం 25 5 ఖాతాలు ఉ ండగా, 417 ల్యాం డ్ పార్సెల్ మ్యాపులు (ఎల్ పిఎం)లు ఇవ్వ డం జరిగిందని, వాటిపై 59 అ భ్యంతరాలు వచ్చినట్లు స్థానిక తహసిల్దారు, చండూర్ ఆర్డీవో శ్రీ దేవిలు జిల్లా కలెక్టర్ కు వివరిం చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు రీ సర్వే కార్యక్ర మాన్ని ప క్కగా నిర్వహించడం జరిగింద ని, గ్రామ కంఠం సరిహద్దులు , ప్ర భుత్వ భూములు, రహదారులు, పట్టా భూములు, ప్రభుత్వ భూ ములు అన్నింటిని సర్వే చేసి హ ద్దులు నిర్ణయించడం జరి గింద ని, అయితే రీ సర్వే తర్వా త 5 9 అభ్యంతరాలు వచ్చాయని తె లిపారు. అభ్యంతరాలు వ్యక్తం చేసిన రై తులతో జిల్లా కలెక్టర్ స్వయంగా మాట్లాడుతూ భూసమస్యల ప రిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూముల రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని, దీనివల్ల సమస్యలు పరిష్కారం కావాలని ,కొత్త సమ స్యలు రాకూడదని, రైతులు స మన్వయంతో ప్రభుత్వానికి స హకరిస్తే ఏ గ్రామంలో భూ సమ స్యలు ఉండవని తెలిపారు. చట్ట ప్రకారమే భూములకు హద్దులు నిర్ణయించడం జరుగుతుందని, ఎవరి భూములకు వారికి పట్టా లు ఇవ్వడం జరుగుతుందని స్ప ష్టం చేశారు. సాధ్యమైనంత వర కు అభ్యంతరాలను తగ్గించుకునే లా రైతులు చూడాలని, రానున్న రోజులలో అభ్యంతరాల స్వీకర ణకు కేవలం 25 రోజుల గడువు మాత్రమే ఉ ంటుందని, అందువ ల్ల రైతులు పక్కనున్న రైతులతో సామరస్య పూర్వకంగా చర్చిం చుకొని అనవసరమైన గొడవల కు వెళ్లకుండా భూ సమస్యలు ప రిష్కరించుకునేలా ముందుకు రా వాలని పిలుపునిచ్చారు. గ్రామం లో మిగిలిపోయిన సర్వేకు గ్రామ స్తులందరూ సహకరించాలని, అందరూ సహకరిస్తే సమస్య త్వ రగా పరిష్కారం అవుతుందన్నా రు. ఈ సందర్భంగా రైతులు మాట్లా డుతూ పట్టాల ప్రకారమే భూము లకు హద్దులు నిర్ణయించి ఇవ్వా లని, అన్నదమ్ముల భూముల పంచాయతీకి సంబంధించి తేడా లు వచ్చిన కేసులు , భూమి ఉం డి పట్టా లేని కేసులు ,నక్ష మ్యా పు సర్వే మ్యాపులలో తేడాలు అసైన్డ్ భూములు , పట్టా భూము ల వివాదాల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.రీ సర్వే చట్టం ప్రకారం ప్రతి సమస్య కు పరిష్కారం ఉందని, చట్ట ప్రకా రమే రైతుల సమస్యలను పరి ష్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెల్లడిం చారు. శిక్షణ సహాయ కలెక్టర్ ఎ న్. శ్రీకాంత్ రెడ్డి, చండూరు ఆర్డీ వో శ్రీదేవి, స్థానిక సర్పంచ్ ఆండా లు, తహసిల్దార్ ,సర్వేయర్, ఇత ర అధికారులు తదితరులు ఉ న్నారు.

నల్గొండలో ఈనెల13న చేయూ త పెన్షన్లపంపిణీకి భారీ ఏర్పాట్లు

నల్లగొండ: నల్గొండ నియోజకవర్గ పరిధిలోని చేయూత పెన్షన్ లబ్ధి దారులకు ఈనెల 13న ప్రత్యేక కార్యక్రమం ద్వారా పెన్షన్లు పంపి ణీ చేయనున్నారు. నల్గొండ జి ల్లా కేంద్రంలోని ఏచూరి గార్డెన్స్ లో నిర్వహించనున్న ఈ కార్య క్ర మానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కో మటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అ తిథిగా హాజరుకానున్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ బి. చం ద్రశేఖర్ వెల్లడించారు. పెన్షన్ల పం పిణీ కార్యక్రమాన్ని విజ యవం తంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేయాలని కలెక్టర్ ఆ దేశించారు. గురువారం అధి కా రులతో కలిసి ఏచూరి గార్డెన్స్‌ను సందర్శించిన ఆయన ఏర్పా ట్ల ను పరిశీలించి పలు సూచనలు చేశారు. నల్గొండ నియోజకవర్గంలోని వివి ధ మండలాలతో పాటు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో ని పెన్షన్ లబ్ధిదారులు పెద్ద సం ఖ్యలో హాజరుకానున్న నేపథ్యం లో తాగునీరు, పారిశుద్ధ్యం, హె ల్ప్ డెస్క్‌లు, ప్రత్యేక కౌంటర్లు ఏ ర్పాటు చేయాలని సూచించారు. మండలాలు, మున్సిపల్ కార్పొ రేషన్ డివిజన్ల వారీగా లబ్ధిదారు ల జాబితాలను సిద్ధం చేసి, ఎవ రు ఎక్కడ పెన్షన్ తీసుకోవాలో స్పష్టంగా తెలిసేలా ఏర్పాట్లు చే యాలన్నారు.

అర్హులకే పెన్షన్లు.. ముందస్తు జాబితాలు సిద్ధం చేయాలి

కార్యక్రమంలో ఎలాంటి గందరగో ళం తలెత్తకుండా పబ్లిక్ అడ్రస్ సి స్టం, భోజన వసతి తదితర సౌక ర్యాలు కల్పించాలని అధికారు ల కు సూచించారు. పెన్షన్ల పంపిణీ సమాచారాన్ని ముందుగానే ల బ్ధిదారులకు చేరవేయాలని, అర్హు లైన వారికే పెన్షన్లు అందించాలని స్పష్టం చేశారు. అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లోనూ పెన్షన్లు పంపిణీ చేయకూడదని, ముందుగానే జా బితాలను రూపొందించి తనకు సమర్పించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గుమ్మల మోహన్ రెడ్డి, మంత్రి పీఏ మధు సూదన్ రెడ్డి, మున్సిపల్ అధికా రులు తదితరులు పాల్గొన్నారు.





ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



శాలిగౌరారం : ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం శాలిగౌరారం ఆధ్వర్యంలో శాలిగౌరారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగల్ విండో చైర్మెన్ తాళ్లూరి మురళి, తహసీల్దార్ కేతావత్ మాధవరావు,ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యం ను తీసుక వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో సీఈఓ నిమ్మల ఆంజనేయులు,అడ్లూర్, శాలిగౌరారం, మాదారం సర్పంచులు కట్టా లక్ష్మి వెంకట్ రెడ్డి, గుజిలాల్ శేఖర్ బాబు, తోటకూరి పరశురాములు, ఉప సర్పంచ్ తాటిపాముల పాపరాములు, మార్కెట్ వైస్ చైర్మన్ నరిగే నరసింహ, డైరెక్టర్లు కూతాటి సోమయ్య, తాందారి సత్తయ్య, షేక్ లతీఫ్, మండల పార్టీ అధ్యక్షుడు చింత ధనంజయ్య , నోముల జనార్ధన్, పెరుమాండ్ల నరేష్, జమ్ము అశోక్, చిత్తలూరి జీడికల్లు, మానిటరింగ్ ఆఫీసర్ జమీలుద్దీన్, ఏఈఓ ఝాన్సీ సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలధారణ



శాలిగౌరారం : శాలిగౌరారం మండలంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో దీక్షలు స్వీకరిస్తున్నారు. దాదాపు 20 మంది వరకు స్వామి మాలధారణ చేశారు. ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా సుమారుగా 200 మంది వరకు భక్తులు భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాల ధరించినట్లు తెలిసింది.

ఎల్లమ్మ తల్లి ఆలయంలో హుండీ లెక్కింపు...

92 రోజులకు 16 లక్షల 46,983 ఆదాయం సమకూర్చింది..



కనగల్: మండలంలోని ధర్వేశిపురం (పర్వతగిరి) రేణుక ఎల్లమ్మ ఆలయంలో గురువారం ఉదయం లెక్కింపు కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు ఎల్లమ్మ తల్లి ఆదాయం 92 రోజులకు 16 లక్షల,46,983 రూపాయలు సమకూర్చింది ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణధికారి నాగిరెడ్డి చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి రెండు గ్రామాల సర్పంచులు ,జూనియర్ అసిస్టెంట్ కుసం ఉపేందర్ రెడ్డి, నాగరాజు గౌడ్, శ్రీకర్ ,అర్చకులు, ధర్మకర్తలు సత్యనారాయణ, రమేష్ ,సైదులు ,గణేష్ ,మోహన్, వెంకన్న ,రమణ ,వెంకన్న, పరమేష్, శంకర్ రెడ్డి ,యాదయ్య, మహేష్, శ్రీను, తిరుపతయ్య, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు

జిల్లాలో 20 గెస్ట్ స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

శాలిగౌరారం : నల్గొండ జిల్లాలోని పీఎం శ్రీ సెకండరీ పాఠశాలల్లో సమగ్ర శిక్షా కింద 20 గెస్ట్ స్పెషల్ నీడ్స్ ఎడ్యుకేటర్ పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేసేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు శాలిగౌరారం ఎంఈఓ మందుల సైదులు తెలిపారు. జిల్లాలోని 20 పీఎం శ్రీ పాఠశాలల్లో ఒక్కో పాఠశాలకు ఒక్కో పోస్టు కేటాయించారు. ఈ నియామకం నవంబర్ 2026 నుంచి మార్చి 2027 వరకు 5 నెలల పాటు మాత్రమే ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ. 16,500 గౌరవ వేతనం చెల్లిస్తారన్నారు. గ్రాడ్యుయేషన్ తో పాటు బీఈడీ (స్పెషల్ ఎడ్యుకేషన్) లేదా బీఈడీ (జనరల్) తో స్పెషల్ ఎడ్యుకేషన్ డిప్లొమా, పీజీ డిప్లొమా పూర్తి చేసి ఆర్సీఐ రిజిస్ట్రేషన్ కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు . మెరిట్ ఆధారంగా స్థానిక అభ్యర్థులకు, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అభ్యర్థులు తాము దరఖాస్తు చేసే పాఠశాల పేరు పేర్కొంటూ, సర్టిఫికెట్ల జిరాక్స్ ల తో సంబం ధిత మండల విద్యాశాఖ అధికారికి దరఖాస్తు చేసుకోవాలన్నారు.దరఖాస్తులకు చివరి తేదీ 15 సాయంత్రం 5 గంటలవరకు ఉంటదని తెలిపారు..

గ్రీన్ ఎస్ఎం అగ్రిగేటర్ లైసెన్స్ రద్దుచేయాలి

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అల్టిమేటం,
క్యాబ్‌లకు వెంటనే రేట్ కార్డు ప్రకటించాలి
గ్రీన్ ఎస్ఎం కంపెనీకి అనుమతుల వెనుక మతలబేంటి
ఆరు లక్షల మంది ఆటో, క్యాబ్ డ్రైవర్ల జీవితాలతో చెలగాటమా



ప్రజా దీవెన, హైదరాబాద్: తెలంగాణలో గ్రీన్ ఎస్ఎం కంపె నీకి ప్రభుత్వం అనుమతులు ఇ వ్వడంపై బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కు మార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చే శారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణ యాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా సు మారు ఆరు లక్షల మంది ఆటో, క్యాబ్ డ్రైవర్ల ఉపాధి ప్రమాదం లో పడే పరిస్థితి ఏర్పడిందని ఆం దోళన వ్యక్తం చేశారు. గ్రీన్ ఎస్ ఎం కంపెనీకి అనుమతులు ఇ వ్వడం వెనుక కమీషన్ల వ్యవహా రం ఉందని ఆరోపించారు. గురు వారం హైదరాబాద్‌లోని తెలంగా ణ భవన్‌లో ఆయన మీడియా తో మాట్లాడారు. మహిళలకు ఉ చిత బస్సు ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకానికి తాము వ్య తిరేకం కాదని, విదేశీ పెట్టుబడు లను కూడా స్వాగతిస్తామని ప్రవీ ణ్ కుమార్ స్పష్టం చేశారు. అ యితే పెట్టుబడుల పేరుతో స్థాని కంగా జీవనోపాధి పొందుతున్న లక్షలాది మంది డ్రైవర్ల జీవితాల ను దెబ్బతీయడం సరైంది కాద న్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభు త్వ హయాంలో కేటీఆర్ అనేక వి దేశీ పెట్టుబడులను తీసుకొచ్చి నా స్థానిక ఉపాధికి నష్టం కల గ కుండా చర్యలు తీసుకున్నారని గుర్తుచేశారు. వియత్నాంకు చెందిన గ్రీన్ ఎస్ ఎం కంపెనీ క్యాబ్‌లు ఇప్పటికే హై దరాబాద్ రోడ్లపై తిరుగుతు న్నా యని, ఆ కంపెనీకి అనుమతులు ఇచ్చే ముందు స్థానిక డ్రైవర్ల సం ఘాలతో చర్చించి ఉండాల్సింద ని అన్నారు. ఎలాంటి సమగ్ర అ ధ్యయనం లేకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం దురదృష్ట కరమని విమర్శించారు.

రూ.8కే కిలోమీటర్ ప్రయాణమా

గ్రీన్ ఎస్ఎం కంపెనీ కిలోమీటర్ కు కేవలం రూ. 8 మాత్రమే వసూ లు చేస్తామని ప్రకటించడం అనేక అనుమానాలకు తావిస్తోందని ప్ర వీణ్ కుమార్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం బేస్ ఫేర్‌కు సంబంధించి నిబంధ నలు ఉండగా, ఇంత తక్కువ ధ రతో సేవలు ఎలా అందిస్తారని ని లదీశారు. కంపెనీకి అగ్రిగేటర్ లై సెన్స్ ఎలా మంజూరు చేశారు? దానికి సంబంధించిన నోట్‌ఫైల్ ను ప్రభుత్వం బహిర్గతం చేయా లని డిమాండ్ చేశారు. మొదట తక్కువ ధరలతో వినియోగదా రులను ఆకర్షించి, మార్కెట్‌లో ఆధిపత్యం సాధించిన తర్వాత ధరలు పెంచే విధానం గతంలో టెలికాం రంగంలో జియో ప్రవేశ సమయంలో కనిపించిందని ఉ దాహరణగా పేర్కొన్నారు. అదే తరహాలో గ్రీన్ ఎస్ఎం కూడా వ్య వహరించే ప్రమాదం ఉందని హె చ్చరించారు.

రుణాలు తీసుకుని వాహనాలు కొన్న డ్రైవర్ల పరిస్థితి ఏంటి

ఆటో, క్యాబ్ డ్రైవర్లు బ్యాంకు రు ణాలు, బంగారం తాకట్టు పెట్టి వాహనాలు కొనుగోలు చేశారని, ప్రతి నెలా ఈఎంఐలు, వడ్డీలు చె ల్లిస్తూ కుటుంబాలను పోషించు కుంటున్నారని తెలిపారు. ఇప్ప టికే ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి సంస్థల ద్వారా సరైన బుకింగ్స్ రావడం లేదని డ్రైవర్లు ఆవేదన చెందుతున్నారని అన్నారు. ఇ లాంటి సమయంలో కొత్త కంపెనీ లకు అనుమతులు ఇచ్చి వారి ఉపాధిని మరింత సంక్షోభంలోకి నెట్టడం తగదన్నారు. గతంలో ఆటో డ్రైవర్లకు రూ. 5 ల క్షల బీమా సదుపాయం, వాహ నాల కొనుగోలుకు సబ్సిడీలు అందించామని పేర్కొంటూ, కాం గ్రెస్ ప్రభుత్వం రూ. 10 లక్షల బీ మా, నెలకు రూ. 12 వేల ఆర్థిక స హాయం వంటి హామీలను అమ లు చేయడం లేదని విమర్శించా రు. మహాలక్ష్మి పథకం ప్రభావం తో ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని, పలు వురు ఆత్మహత్యలకు పాల్పడ్డా రని ఆరోపించారు.

క్యాబ్ డ్రైవర్లకు రేట్ కార్డు ఇదే

ప్రభుత్వం వెంటనే క్యాబ్ డ్రైవర్ల కు ప్రత్యేక రేట్ కార్డు ప్రకటించాల ని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశా రు. ఆయన ప్రతిపాదించిన ధర లు ఇలా ఉ న్నాయన్నారు. నాన్ ఏసీ క్యాబ్ కిలోమీటర్‌కు రూ. 35,ఏసీ క్యాబ్ కిలోమీటర్‌కు రూ. 38,ప్రీమియం ఏసీ క్యాబ్ కిలోమీటర్‌కు రూ. 42, ఎస్‌యూ వీ 6 సీటర్ నాన్ ఏసీరూ. 52, ఎస్‌యూవీ 6 సీటర్ ఏసీ రూ. 58,ఎస్‌యూవీ 6 సీటర్ ప్రీమి యం ఏసీ: రూ. 62 అలాగే ఆటో రేట్ కార్డులోనూ జీవో 46ను స వరించి, అదనపు కిలోమీటర్‌కు ప్రస్తుతం ఉన్న రూ. 14ను రూ. 2 4కు పెంచాలని కోరారు. తమిళ నాడులో అమలు చేస్తున్న ఆటో చార్జీల విధానాన్ని తెలంగాణ ప్ర భుత్వం పరిశీలించాలని సూచిం చారు.

పార్ట్‌నర్ పేరుతో కార్మిక హక్కులకు కోతా?

గ్రీన్ ఎస్ఎం కంపెనీ 'డ్రైవర్ కా దు.. పార్ట్‌నర్ కండి' అనే నినా దంతో ముందుకు రావడంపై ఆ యన అభ్యంతరం వ్యక్తం చేశా రు. డ్రైవర్‌గా పనిచేస్తే ఈపీఎఫ్, ఈఎస్ఐ, బీమా వంటి చట్టబద్ధ మైన ప్రయోజనాలు కల్పించాల్సి ఉంటుందని, పార్ట్‌నర్ పేరుతో ఆ బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం జరుగుతోందని ఆరో పించారు. వారానికి రూ. 8 వేలు చెల్లిస్తామని చెబుతూ 500 కిలో మీటర్లు వాహనం నడపాలని ష రతులు విధిస్తున్నారని తెలిపా రు. వాహనంపై చిన్న గీతలు పడి నా జరిమానాలు విధించే నిబం ధనలు ఉన్నాయని, క్యాబ్‌లలో కెమెరాల ఏర్పాటు ప్రయాణికుల వ్య క్తిగత గోప్యతకు భంగం కలి గించే అవకాశముందని ఆందోళ న వ్యక్తం చేశారు.

ప్రభుత్వానికి బీఆర్ఎస్ డిమాం డ్లు

ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పలు డిమాండ్లను ప్రభుత్వం ముందుంచింది.క్యాబ్ డ్రైవర్లకు వెంటనే అధికారిక రేట్ కార్డు ప్రకటించాలి,గ్రీన్ ఎస్ఎం కంపెనీ కార్యకలాపాలను నియంత్రించా లి,కంపెనీకి ఇచ్చిన అగ్రిగేటర్ లై సెన్స్‌ను రద్దు చేయాలి,ఆటో, క్యాబ్ డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏ ర్పాటు చేయాలి, డ్రైవర్లకు నెల కు రూ. 12 వేల ఆర్థిక సహాయం అందించాలి, జీవో 46ను సవ రించి ఆటో డ్రైవర్ల చార్జీలను పెం చాలని డిమాండ్ చేశారు.ఆటో క్యాబ్ జేఏసీ చేస్తున్న పోరాటాని కి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. పేద కు టుంబాల నుంచి వచ్చిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సమస్యపై ముఖ్యమంత్రితో మా ట్లాడి డ్రైవర్లను ఆదుకోవాలని సూచించారు.

ఆరు లక్షల కుటుంబాల భవిష్య త్తును కాపాడాలి

ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ప్రజల ఉపాధిని పెంచేలా ఉండా లి తప్ప, ఉన్న ఉపాధిని దెబ్బతీ సేలా ఉండకూడదని ప్రవీణ్ కు మార్ హితవు పలికారు. రైతు లు, ఆటో డ్రైవర్లు ఇప్పటికే అ నేక సమస్యలు ఎదుర్కొంటున్నా రని, ఇప్పుడు క్యాబ్ డ్రైవర్లను కూడా సంక్షోభంలోకి నెట్టవద్దని కోరారు. కమీషన్ల కోసం స్థానిక డ్రైవర్ల జీవితాలను బలిచేయవ ద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించా రు. ఈ సమావేశంలో ఆటో క్యాబ్ జేఏసీకి చెందిన ఏఐటీయూసీ, బీఆర్‌టీయూ, సీఐటీయూ, టీ యూసీఐ, టీఎన్‌టీయూసీ, అ మ్మ క్యాబ్, ఏక్తా అసోసియేషన్ తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐఎల్‌పిఎ 6వ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

ఐఎల్ పిఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిల్ల రాజేంద్ర ప్రసాద్



ప్రజా దీవెన, హనుమకొండ: హనుమకొండ జిల్లా కేంద్రం 'డి' కన్వెన్షన్ లో ఈ నెల నవంబర్ 14 న జరుగు ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ 6వ రాష్ట్ర సదస్సుకు రాష్ట్రంలోని న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సదస్సు కన్వీనర్ చిల్ల రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం వరంగల్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు, ఐ ఎల్ పి ఎ నాయకులతో కలిసి గోడ పత్రికలను, ఆవిష్కరించి ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ పిలుపునిచ్చిన 'పే బ్యాక్ టు సొసైటీ' లక్ష్యంగా నల్ల కోట్లతో నీలి విప్లవం నినాదంతో ఐ ఎల్ పి ఎ పనిచేస్తుందని మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ సిద్ధాంత పునాదితో నిరంతరం బహుజన అణగారిన పేద న్యాయవాదుల వృత్తి నైపుణ్యం కోసం కృషి చేస్తూనే బహుజన సమాజ చైతన్యం కోసం పని చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సదస్సు కో కన్వీనర్ తీగల జీవన్ గౌడ్ మాట్లాడుతూ సాంస్కృతిక విప్లవం విజయవంతం కాకుండా బహుజన సమాజ విముక్తి జరగదని, భారత రాజ్యాంగం న్యాయవాదులకు ఉపయోగపడే గ్రంథమే కాదని బడుగు బలహీన వర్గాల జీవితాలను మార్చే స్ఫూర్తిదాయక వాహనమని అలాంటి రాజ్యాంగ స్ఫూర్తిని గ్రామగ్రామానికి తీసుకెళ్లడమే ఐ ఎల్ పి ఎ లక్ష్యమని ఆయన అన్నారు. అణగారిన వర్గ న్యాయవాదులకు, ప్రజలకు ఐ ఎల్ పి ఎ మార్గదర్శిగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ బి.సి మోర్చా జాతీయ అధ్యక్షులు చౌదరి వికాస్ పటేల్ అధ్యక్షతన జరుగు రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథిగా విశ్రాంత హై కోర్టు జడ్జి, తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ కమీషన్ కమీషనర్ జస్టిస్ ఈద తిరుమలదేవి హాజరవుతున్నారని, గౌరవ అతిథులుగా వరంగల్, హనుమకొండ జిల్లా జడ్జిలు వి.బి. నిర్మలా గీతాంబ, ఎం.ఆర్. సునీత లు, పంచాయతీ రాజ్ మంత్రి దనసరి అనసూయ సీతక్క, వరంగల్ పచ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హాజరవుతున్నారని తెలిపారు. 79 ఏండ్ల స్వాతంత్ర భారతంలో మహిళా స్వేచ్ఛ అనే అంశంపై ప్రొఫెసర్ ఇ. సుధారాణి, ఎస్ ఐ ఆర్ పేరుతో ఓట్ల తొలగింపు అనే అంశంపై ప్రొఫెసర్ గుగులోతు వీరన్న నాయక్, సామాజిక న్యాయం – బహుజనుల ఐక్యత అనే అంశంపై తెలుగు అకాడమీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ప్రజాస్వామ్యంలో జడ్జీల నియామకం – లోపాలు అనే అంశంపై ఐ ఎల్ పి ఎ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పొన్నం దేవరాజు గౌడ్ ఉపన్యాసాలు ఇస్తారని తెలిపారు. వీరితో పాటు ఐ ఎల్ పి ఎ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎన్ జె శాంసన్, బహుజన ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షులు దాసురాం నాయక్, రాష్ట్రీయ ముక్తి మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి ముఫ్తీ మహమ్మద్ ఫహీమొద్దీన్, బ్యాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి నరేందర్ తదితర మేధావులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర కమిటి సలహాదారు బండి మొగిలి, సభ్యులు ఎగ్గడి సుందర్ రామ్, జన్ను పద్మ, వరంగల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విలాసాగరం సురేందర్ గౌడ్, గురిమిల్ల రాజు, ఐ ఎల్ పి ఎ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పులిగిల్ల బిక్షపతి, చింత సాంబశివరావు, ఐ ఎల్ పి ఎ హనుమకొండ బార్ అధ్యక్ష కార్యదర్శులు పూసపెల్లి శ్రీనివాస్, నాంపాని చంద్రశేఖర్, ఐ ఎల్ పి ఎ వరంగల్ బార్ అధ్యక్ష ప్రధాన ప్రధాన కార్యదర్శులు పెండ్యాల అనిల్, అనుమాండ్ల రాజ్ కుమార్, ఐ ఎల్ పి ఎ జిల్లా నాయకులు జన్ను ప్రభాకర్, కలకోటి మహేందర్, అబ్దుల్ నభి, కట్కూరి సూరయ్య, అఖిల్ పాషా, కృష్ణ, గట్టు రవి తదితరులు హాజరయ్యారు.

షెడ్యూల్ తెగల ప్రజల సమస్యల పరిష్కారానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు కమిషన్ కోర్టును ఆశ్రయించాలి

ఎస్టీ కమిషన్ కోర్టు ప్రజల హ క్కుల సాధనకు ఒక ఆయుధం
దేవరకొండ సమీపంలోని మైనింగ్ పై సమగ్ర సర్వే చేయాలి
జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ నాయక్





ప్రజా దీవెన, దేవరకొండ: షెడ్యూ ల్డ్ తెగల ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఎదురైనా జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిష న్ (ఎన్‌సీఎస్టీ) ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా కమిషన్ కోర్టును ఆశ్ర యించాలని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాతో తు హుస్సేన్ నాయక్ అన్నారు. ఎస్టీ కమిషన్ కోర్టు ప్రజల హక్కు ల సాధనకు ఒక ఆయుధమని, తెల్ల కాగితంపై తమ సమస్యల ను రాసి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే వెంటనే డైరీ నంబర్ కేటాయించి సమస్యల పరిష్కా రానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గురువారం ఆ యన నల్గొండ జిల్లా, దేవరకొండ మండలంలోని వెంకట్ తండా, బొల్లిగుట్ట తండా, కాచారం గ్రా మాల్లో షెడ్యూల్డ్ తెగల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు పర్యటించా రు.ఆయా గ్రామాలు, తండాలలో ప్రజలతో సమావేశాలు నిర్వహిం చి వారి అభిప్రాయాలను తెలు సుకున్నారు. ముఖ్యంగా మైనింగ్ కార్యకలాపాల వల్ల ఎదురవుతు న్న ఇబ్బందులు, రహదారుల స మస్యలు, విద్యుత్, భూముల ప ట్టాలు, తదితర సమస్యలను ప్ర జలు ఆయన దృష్టికి తీసుకువ చ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జాతీయ స్థాయిలో ఎస్టీ ప్రజల సమస్యలపై అధ్యయనం చేసి పరిష్కారానికి కృషి చేస్తు న్నామని, క్షేత్రస్థాయిలో పర్యటిం చి బాధితుల సమస్యలను స్వ యంగా తెలుసుకుంటున్నామని తెలిపారు. మైనింగ్ సమస్యలపై మైనింగ్, పోలీస్, రెవెన్యూ, వై ద్య ఆరోగ్య, అటవీ శాఖ అధికా రులు సమన్వయంతో సమగ్ర స ర్వే నిర్వహించి నివేదిక అందిం చాలని ఆదేశించారు.శ్రీ వెంకటే శ్వర వెంగమాంబ మైనింగ్ కార్య కలాపాలపై ప్రజలు వ్యక్తం చేస్తు న్న అభ్యంతరాల నేపథ్యంలో సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఆదేశించారు. గ్రామాల్లో పర్యటిం చి ప్రజల అభిప్రాయాలను సేక రించాలని, మైనింగ్ వల్ల కలుగు తున్న ప్రభావాలను పరిశీలిం చా లని, ఫొటోలు, వీడియోలతో స విహా నివేదికలు సిద్ధం చేసి ఐదు రోజుల్లో సమర్పించాలని సూచిం చారు. పోలీస్, ఫారెస్ట్, మైనింగ్, వైద్య శాఖల అధికారులు తమ పరిధిలోని అంశాలపై సమగ్ర నివే దికను 15 రోజుల్లో అందించా లని ఆదేశించారు. మైనింగ్ లీజుల రెన్యువల్ సమ యంలో ప్రజాభిప్రాయ సేకరణ ని ర్వహించారా? గ్రామస్తులకు స మాచారం ఇచ్చారా? పబ్లిక్ హి యరింగ్‌కు సంబంధించిన లేఖ లు, ప్రజలు పాల్గొన్న వీడియో లు, ఇతర ఆధారాలను సమర్పిం చాలని మైనింగ్ యజమానుల ను ప్రశ్నించారు. మైనింగ్‌లో స్థా నిక గ్రామస్తులకు ఉపాధి కల్పిస్తు న్నారా? వారికి ఏమైనా ప్రయోజ నాలు అందిస్తున్నారా? గ్రామాని కి అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నారా? అనే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకు న్నా రు. మైనింగ్ కార్యకలాపాలు ని ర్వహించే ప్రాంతాల్లో స్థానిక ప్రజ లకు ఉ పాధి కల్పించడంతో పా టు ,అవసరమైన మౌలిక సదు పాయాలు కల్పించాల్సిన బాధ్య త యాజమాన్యాలపై ఉందని స్పష్టం చేశారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న రహ దారి పనులను వెంటనే పూర్తి చే యాలని అధికారులను ఆదేశిం చారు. పనులు చేపట్టి పూర్తి చే యని కాంట్రాక్టర్ల ఒప్పందాలను రద్దు చేసి, కొత్త టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని సూచిం చారు. గ్రామాల్లో చర్చి నిర్మాణా లకు గ్రామ కార్యదర్శి అనుమతు లు లేకుండా పనులు చేపట్టిన అంశంపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహ రించిన గ్రామ కార్యదర్శిని బదిలీ చేయాలని హెచ్చరించారు. బొల్లిగుట్ట తండాలో మైనింగ్ స మస్యలను పరిష్కరించాలని ప్ర జలు కోరగా వెంటనే సంబంధిత మైనింగ్ అధికారులకు సూచన లు చేశారు. అర్హులైన వారికి భూ ముల పట్టాలు మంజూరు చేయా లని ప్రజలు విజ్ఞప్తి చేయగా, త హసీల్దార్‌ను ఆదేశించి అవసర మైన వారికి పట్టాలు అందేలా చూడాలని సూచించారు. విద్యు త్ వైర్లు ఏర్పాటు చేసి వారం రో జుల్లోగా విద్యుత్ సౌకర్యం పూర్తి స్థాయిలో కల్పించాలని డీఈకి ఆ దేశాలు జారీ చేశారు. అదేవిధం గా భూముల సర్వే నిర్వహించి అర్హత కలిగిన పట్టాదారులు త మ భూముల్లో ఇళ్లు నిర్మించుకు నేలా చర్యలు తీసుకోవాలని సూ చించారు. ఇందుకు సంబంధించి న సర్వేను సోమవారం వరకు పూ ర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాచారం గ్రామంలో మైనింగ్‌కు సంబంధించిన సమస్యలపై గత 32 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులతో ఆయన మాట్లాడా రు. సమ్మె విరమించాలని కోరు తూ, ప్రభుత్వ పరంగా వారికి రా వాల్సిన సదుపాయాలు కల్పించే లా చర్యలు తీసుకుంటామని హా మీ ఇచ్చారు. ఎస్టీ ప్రజలు తమ హక్కుల విషయంలో అవగాహ న కలిగి ఉండాలని, ఎలాంటి స మస్య ఎదురైనా భయపడకుం డా జాతీయ షెడ్యూల్డ్ తెగల క మిషన్‌ను ఆశ్రయించాలని ఆ యన పిలుపునిచ్చారు. ఆన్‌లైన్ లో ఫిర్యాదు చేస్తే వెంటనే డైరీ నంబర్ వస్తుందని, దాని ఆధారం గా సమస్య పరిష్కారానికి కమిష న్ చర్యలు చేపడుతుందని తెలి పారు.గ్రామాల్లో పర్యటించిన సం దర్భంగా ప్రజలు వెల్లడించిన ప్ర తి సమస్యను సంబంధిత శాఖల అధికారులు తీవ్రంగా పరిగణిం చి, నిర్ణీత గడువులో నివేదికలు సమర్పించడంతో పాటు పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని జటాత్ హుస్సేన్ నాయక్ స్పష్టం చేశారు.రెవెన్యూ అదనపు కలె క్టర్ జె. శ్రీనివాస్ ,ఎస్సీఎస్టీ డైరెక్ట ర్ కళ్యాణ్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టి కమిషన్ సభ్యులు రాంబాబు, డిటిడిఓ కమలాకర్ రెడ్డి ,ఆర్డీవో వనజరాని, జిల్లా గ్రామీణ అభి వృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, డీఎంహెచ్ఓ రాహుల్,ఎంపీడీవో పార్వతి, సర్పంచులు భీముడు , బుజ్జి, హరిలాల్ ,శ్యామలయ్య
అధికారులు,ప్రజలు ఉన్నారు.





షెడ్యూల్ తెగల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలి

జాతీయ షెడ్యూల్డ్ తె గల కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్



ప్రజా దీవెన, నల్లగొండ: షెడ్యూల్ తెగల ప్రజల సమస్యల పరిష్కారం పట్ల అధికారులు మా నవతా దృక్పథంతో వ్యవహరిం చాలని జాతీయ షెడ్యూల్డ్ తె గల కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉద యాదిత్య భవన్ లో జిల్లా అధి కారులతో షెడ్యూల్ తెగల ప్రజల అభివృద్ధి, ,సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాలపై, అలాగే వారి సమస్యలపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల,తండాల ప్రజలు గిరిజన సంక్షేమ, రెవిన్యూ తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జాతీయ కమిషన్ సభ్యులు కొన్ని కేసుల ను అక్కడికక్కడే తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. షెడ్యూల్డ్ తెగల ప్రజల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహించకుండా పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు . సంవత్సరాల తరబడి భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు పట్టాలిచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రైతులకు పట్టాలు ఇచ్చే విషయంలో ఫారెస్ట్ ,రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పార్ట్ టైం వర్కర్లుగా పనిచేస్తున్న తమకు 15 నెలలుగా జీతాలు లేవని జీతాలు ఇప్పించాలని కోరారు. ఈ విషయం ఆర్థిక శాఖకు ప్రతిపాదించడం జరిగిందని, అధికారులు తెలుపగా 15 రోజుల్లో సమస్యను పరిష్కరించాలని కమిషన్ సభ్యులు ఆదేశించారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ఉన్న గిరిజన భవన్ ఖాళీగా ఉందని అందులో స్టడీ సర్కిల్ ఏర్పాటుకు ప్రభుత్వానికిప్రతిపాదించాలని సూచించారు .గణేష్ పహాడ్, శూన్యపహాడ్ రోడ్డు సమస్యను పరిష్కరించడం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ తో కోరగా ,ఈ విషయము హై కోర్ట్ లో ఉన్ననందున కోర్టు ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి,ఎన్ సి ఎస్ టి డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్, డి ఎఫ్ ఓ రాజశేఖర్, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, మండల అధికారులు, అటవీ అధికారులు ,తదితరులు ఉన్నారు.





జనగణనలో ప్రత్యేక కాలమ్స్ ఏర్పాటు చేయాలి

కులరహిత, మతరహితుల అస్తిత్వానికి అధికారిక గుర్తింపు కల్పించాలి

కేంద్ర ప్రభుత్వానికి కుల నిర్మూ లన సంఘం మరోసారి డిమాండ్



ప్రజా దీవెన,హైదరాబాద్: దేశవ్యాప్తంగా 2027లో నిర్వహించనున్న జనగణనలో కులాల వారీగా జనాభా లెక్కలు సేకరించడంతో పాటు, కులవ్యవస్థను తిరస్కరించే కులరహితులు, ఏ మతాన్నీ అనుసరించని మతరహితుల వివరాలను కూడా ప్రత్యేకంగా నమోదు చేయాలని కుల నిర్మూలన సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఇందుకోసం జనగణన ఫారంలో 'నో కాస్ట్ (చీశీ ఝుర్వ)' -- 'నో రిలీజియన్ (చీశీ =వశ్రీఅస్త్రఅశీఅ)' పేర్లతో రెండు ప్రత్యేక కాలమ్స్ ఏర్పాటు చేయాలని కోరింది. కులాల వారీగా జనాభా లెక్కలు సేకరించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్న సంఘం, కులాన్ని అంగీకరించని పౌరుల అస్తిత్వాన్ని కూడా అధికారిక గణాంకాల్లో ప్రతిబింబించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేసింది. కులాన్ని ప్రకటించుకునే హక్కు ఉన్నట్లే, తమకు కుల గుర్తింపు వద్దని ప్రకటించుకునే హక్కు కూడా పౌరులకు ఉండాలని అభిప్రాయపడింది.

రెండేళ్లుగా కొనసాగుతున్న ఉద్యమం.. అయినా స్పందన కరువు!

'నో కాస్ట్ -- నో రిలీజన్' డిమాండ్‌పై కుల నిర్మూలన సంఘం గత రెండేళ్లుగా నిరంతర ఉద్యమం కొనసాగిస్తోంది. గత ఏడాది ఢిల్లీకి వెళ్లిన సంఘం ప్రతినిధి బృందం రాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్ర హోంమంత్రి, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత శాఖ మంత్రి, రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ తదితరులకు వినతిపత్రాలు అందజేసింది. తెలంగాణలోనూ డైరెక్టర్ ఆఫ్ సెన్సస్‌కు ఇదే అంశంపై విజ్ఞప్తి చేసింది. ఈ వినతులకు సంబంధిత కార్యాలయాల నుంచి సమాధానాలు వచ్చినప్పటికీ, కులాల వారీగా జనాభా నమోదు చేస్తామని మాత్రమే పేర్కొన్నారని, కులరహితులు, మతరహితుల గుర్తింపుపై స్పష్టత ఇవ్వలేదని సంఘం తెలిపింది. దీంతో మరోసారి రిమైండర్ లేఖలు పంపినా సానుకూల స్పందన రాకపోవడంతో న్యాయపోరాటానికి దిగింది. ఈ అంశంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, ప్రస్తుతం తీర్పు వెలువడాల్సి ఉందని వెల్లడించింది.

రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛకు గుర్తింపు ఏదీ?

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని ఆచరించే స్వేచ్ఛను కల్పిస్తోంది. అదే సమయంలో ఏ మతాన్నీ అనుసరించకుండా ఉండే వ్యక్తిగత స్వేచ్ఛను కూడా న్యాయస్థానాలు వివిధ తీర్పుల ద్వారా గుర్తించాయని సంఘం పేర్కొంది. కులం, మతం అనేవి వ్యక్తిగత గుర్తింపులని, వాటిని స్వచ్ఛందంగా తిరస్కరించే పౌరులను బలవంతంగా ఏదో ఒక కులం లేదా మతం పరిధిలో నమోదు చేయడం వారి వ్యక్తిగత స్వేచ్ఛకు విరుద్ధమని అభిప్రాయపడింది. సమానత్వం, ఆలోచనా స్వాతంత్ర్యం, వ్యక్తిగత గౌరవం వంటి రాజ్యాంగ విలువలకు అనుగుణంగా వారి అస్తిత్వానికి కూడా జనగణనలో స్థానం కల్పించాలని కోరింది.

తెలంగాణ సామాజిక సర్వే దేశానికే ఆదర్శం!

కులరహితులు, మతరహితుల వివరాల నమోదు సాధ్యమేనని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 2024 సామాజిక, కుల గణన సర్వే నిరూపించిందని సంఘం గుర్తుచేసింది. ఈ అంశంపై కుల నిర్మూలన సంఘం హైకోర్టును ఆశ్రయించగా, డబ్ల్యూ. చీశీ. 30829/2024లో కులరహితులు, మతరహితులను ప్రత్యేకంగా గుర్తించాలని మధ్యంతర ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపింది. ఆ ఆదేశాల అమలులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం సర్వేలో ప్రత్యేక నమోదు విధానాన్ని ప్రవేశపెట్టింది.

నో కాస్ట్: 999 కోడ్‌తో నమోదు.

నో రిలీజియన్: 01 కోడ్‌తో నమోదు.

కులాంతర వివాహాలు: సర్వేలోని 55వ కాలమ్‌లో వివరాల నమోదు.

ఈ విధంగా అధికారిక సామాజిక సర్వేలో కులరహిత, మతరహిత అస్తిత్వాలకు ప్రత్యేక గుర్తింపు లభించిందని సంఘం పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గణాంకాల ప్రకారం సుమారు 12 లక్షల మంది, అంటే రాష్ట్ర జనాభాలో 3.4 శాతం మంది తమను కులరహితులుగా ప్రకటించుకున్నారని వెల్లడించింది. కులవ్యవస్థకు అతీతంగా సమానత్వం, మానవత్వం ఆధారంగా జీవించాలనుకునే ప్రజల ఉనికికి ఇది నిదర్శనమని అభిప్రాయపడింది.

ఆగస్టు 14, అక్టోబర్ 30 గెజిట్లలోనూ ప్రస్తావన లేదు!

కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 14న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో జనగణన సందర్భంగా సేకరించనున్న 40 అంశాలను ప్రస్తావించింది. ఇందులో 9, 10వ అంశాలుగా మతం, కులం (SC/ST/Caste) వివరాల నమోదును పేర్కొన్నప్పటికీ, కులరహితులు, మతరహితుల కోసం ప్రత్యేక అవకాశాన్ని కల్పించలేదని సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది. అక్టోబర్ 30న విడుదలైన గెజిట్ ప్రకారం 2027 జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు జనగణన నిర్వహించనుండగా, జనవరి 10 నుంచి 24 వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించారు. అయ-ుతే ఈ ప్రక్రియలోనూ 'నో కాస్ట్ - నో రిలీజియన్' అంశానికి చోటు కల్పించకపోవడం నిరాశ కలిగిస్తోందని సంఘం పేర్కొంది.

తెలంగాణలో సాధ్యమైనప్పుడు దేశవ్యాప్తంగా ఎందుకు సాధ్యం కాదు?

కుల నిర్మూలన అనేది కేవలం నినాదంగా మిగిలిపోకూడదని, కులాన్ని, మతాన్ని స్వచ్ఛందంగా తిరస్కరిస్తున్న పౌరుల అస్తిత్వానికి ప్రభుత్వ అధికారిక గణాంకాల్లోనూ గుర్తింపు లభించాలని కుల నిర్మూలన సంఘం స్పష్టం చేసింది. 2027 జనగణనలో కులాల వారీగా జనాభా లెక్కలతో పాటు 'నో కాస్ట్ - నో రిలీజియన్' (NCNR) పేర్లతో ప్రత్యేక కాలమ్స్ ఏర్పాటు చేసి, కులరహితులు, మతరహితుల జనాభాను సంపూర్ణంగా నమోదు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని మ-రోసారి గట్టిగా డిమాండ్ చేసింది. కులరహిత సమాజ నిర్మాణానికి కులరహితుల అస్తిత్వానికి అధికారిక గుర్తింపు అవసరమని, మతరహితుల ఉనికిని గుర్తించడం కూడా ప్రజాస్వామ్య ప్రభుత్వ బాధ్యత అని సంఘం పేర్కొంది.





సౌత్ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్‌కు ఎంజీయూ ముస్తాబు

మూడు రోజుల సదస్సుకు ఏర్పాట్లు పూర్తి : వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్





ప్రజా దీవెన నల్లగొండ టౌన్: మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న 45వ సౌత్ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయని ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు. చరిత్ర, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరిగే ఈ సదస్సులో దేశవ్యాప్తంగా చరిత్రకారులు, అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. పరిశోధనలకు ప్రోత్సాహంతోపాటు విశ్వవిద్యాలయ నిర్వహణ సామర్థ్యాన్ని చాటేందుకు ఈ సదస్సు దోహదపడుతుందన్నారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య వి. బాలకృష్ణారెడ్డి హాజరుకానున్నారని సౌత్ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య విక్టర్‌బాబు తెలిపారు. బెంగళూరు విశ్వవిద్యాలయానికి చెందిన ఆచార్య షేక్ మస్తాన్ ప్రధాన ఉపన్యాసం చేయనున్నట్లు వెల్లడించారు. సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక చరిత్ర తదితర అంశాలపై ఎనిమిది ప్యానెళ్లలో పరిశోధన పత్రాల సమర్పణ, చర్చలు జరుగుతాయన్నారు. దక్షిణ భారత చరిత్రలో కొత్త పరిశోధనలను చర్చించేందుకు ఈ సదస్సు వేదికగా నిలుస్తుందని స్థానిక కార్యదర్శి డాక్టర్ పనస రామకృష్ణ, ఆచార్య విజయబాబు పేర్కొన్నారు. ముఖ్యంగా తెలంగాణ, నల్లగొండ ప్రాంతాల చరిత్ర అధ్యయనానికి దోహదపడుతుందని తెలిపారు. సదస్సు ఏర్పాట్లను ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి స్వయంగా పర్యవేక్షించారు.

ఆంధ్రా' అద్భుతం..

ప్రగతి, సంప్రదాయాల సమ్మేళనంగా సీఐఐ సదస్సు

చేనేత, కలంకారీ కళల నుంచి పారిశ్రామిక ప్రగతి వరకు..

ఆకట్టుకుంటున్న ఏపీ ప్రత్యేక ప్రదర్శనలు

అరకు కాఫీ ఘుమఘుములు.. 'టేస్ట్ ఆఫ్ ఆంధ్రా' ప్రత్యేక ఆకర్షణ

విశాఖపట్నం, నవంబర్ 12: సాగర తీర నగరం విశాఖపట్నంలో గురువారం ఘనంగా ప్రారంభమైన 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రాంగణం ఆంధ్రప్రదేశ్ ప్రగతి, సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాష్ట్ర ఘనతను ప్రపంచానికి చాటిచెప్పేలా సదస్సు ప్రాంగణాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సదస్సును ప్రారంభించగా, ప్లీనరీ హాల్, సమావేశ మందిరాలు, పెట్టుబడుల అవకాశాలను వివరించే ప్రత్యేక విభాగాలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, ఆహార విశిష్టతలు, చేనేత, కలంకారీ హస్తకళలు, పర్యాటక ప్రాంతాలు, పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలను ఒకే వేదికపై అద్భుతంగా ఆవిష్కరించారు.

చేనేత, కలంకారీ వైభవం ప్రత్యేక ఆకర్షణ

రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లు సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు వివిధ ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన పట్టు వస్త్రాలు, కలంకారీ కళాఖండాలను ప్రదర్శించారు. వస్త్రాల తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా వివరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అందమైన తివాచీలు, విభిన్న హస్తకళా ఉత్పత్తులు చూపరులను కట్టిపడేస్తున్నాయి.

'హాల్ ఆఫ్ ఫేమ్'.. 'టేస్ట్ ఆఫ్ ఆంధ్రా'

వివిధ రంగాల్లో విశేష సేవలందించి రాష్ట్రానికి కీర్తిప్రతిష్ఠలు తెచ్చిన ప్రముఖుల చిత్రపటాలతో ఏర్పాటు చేసిన 'హాల్ ఆఫ్ ఫేమ్' ప్రత్యేక గుర్తింపు పొందింది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ఆహార విశిష్టతలను ప్రపంచానికి పరిచయం చేసేలా రూపొందించిన 'టేస్ట్ ఆఫ్ ఆంధ్రా' విభాగం సందర్శకులకు సరికొత్త అనుభూతిని అందిస్తోంది.ప్రపంచ ప్రఖ్యాత అరకు కాఫీ సువాసనలు, రాష్ట్రంలో లభించే సుగంధ ద్రవ్యాలు, ప్రత్యేక మసాలా దినుసులు ఈ ప్రదర్శనకు మరింత శోభను తీసుకొచ్చాయి.డిజిటల్ రూపంలో పర్యాటక అందాలుఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాంతాల విశిష్టతను ఆధునిక డిజిటల్ సాంకేతికతతో ప్రదర్శించిన తీరు ఆకట్టుకుంటోంది. పర్యావరణ, ఆధ్యాత్మిక, వారసత్వ, సాంస్కృతిక పర్యాటక ప్రాంతాలతోపాటు రాష్ట్ర సంప్రదాయ జీవనశైలిని సందర్శకులకు పరిచయం చేస్తున్నారు.'మేకర్స్ స్టూడియో' విభాగంలో పెన్ కలంకారీ, కొండపల్లి బొమ్మలు, సవర గిరిజన కళాకృతులు, తోలుబొమ్మల కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ కళలకు ఆధునిక వేదిక కల్పించడం ద్వారా స్థానిక కళాకారుల ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేసే ప్రయత్నం కనిపిస్తోంది. పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీరాష్ట్రంలో శరవేగంగా సాగుతున్న పారిశ్రామిక అభివృద్ధిని కూడా ఈ ప్రదర్శన ప్రతిబింబిస్తోంది. ఫుడ్ ప్రాసెసింగ్, గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియా, ఉక్కు పరిశ్రమలు, ఉపాధి కల్పన వంటి రంగాల్లో ఉన్న అవకాశాలను వివరించారు. ఆయా రంగాల్లో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాలను పారిశ్రామికవేత్తలకు తెలియజేస్తున్నారు.మొత్తంగా ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని ఒకవైపు.. ఆధునిక సాంకేతికత, పారిశ్రామిక ప్రగతిని మరోవైపు ప్రతిబింబిస్తూ సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. పెట్టుబడులే లక్ష్యంగా సాగుతున్న ఈ అంతర్జాతీయ వేదిక రాష్ట్రానికి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావాలనే ఆశాభావాన్ని కలిగిస్తోంది.

నాలుగో వన్డేకు కొత్త టీమిండియా



కెప్టెన్ గా అయ్యర్.. టీమ్ లో కీలక మార్పులు!
గిల్ స్థానంలో శ్రేయస్ అయ్యర్ తొలిసారి కెప్టెన్సీ
రాహుల్, కాంబోజ్ కూడా దూరం కావడంతో
ఇషాన్ కిషన్, తిలక్ వర్మకు అవకాశాలు
బౌలింగ్‌లో సిరాజ్, కుల్దీప్‌కు చోటు దక్కే ఛాన్స్
సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలో ఉన్న భారత్
న్యూజిలాండ్ జట్టులోనూ పలు కీలక మార్పులు



న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ కైవసమే లక్ష్యంగా టీమిండియా నాలుగో మ్యాచ్‌కు సిద్ధమైంది. శుక్రవారం మౌంట్ మాంగనూయిలోని బే ఓవల్ వేదికగా జరగనున్న ఈ పోరులో భారత్‌కు శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహించనున్నాడు. రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టెస్టు సిరీస్ సన్నాహాల కోసం వెళ్లడంతో అతడికి ఈ బాధ్యతలు దక్కాయి. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ ప్రస్తుతం 2-0 ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే మరో మ్యాచ్ మిగిలుండగానే సిరీస్‌ను సొంతం చేసుకుంటుంది. మూడో మ్యాచ్ వర్షం కారణంగా రద్దయిన సంగతి తెలిసిందే. గిల్ నాయకత్వంలో వన్డే టీమ్ ను తొలి మూడు మ్యాచ్ లకు మాత్రమే ఎంపిక చేశారు. ఇప్పుడు మిగతా రెండు మ్యాచ్ లలో భారత్ కు శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహిస్తాడు. గిల్‌తో పాటు కేఎల్ రాహుల్, అన్షుల్ కాంబోజ్ కూడా నాలుగో వన్డేకు అందుబాటులో ఉండరు. వీరి స్థానాల్లో తిలక్ వర్మ, కుమార్ కుశాగ్ర, యశ్ ఠాకూర్ జట్టులో చేరారు. తొలి మూడు మ్యాచ్‌ల్లో బెంచ్‌కే పరిమితమైన ఇషాన్ కిషన్ ఈసారి తుది జట్టులోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. రోహిత్ శర్మతో కలిసి అతడు ఓపెనింగ్ చేసే అవకాశముంది. రాహుల్ స్థానంలో వికెట్ కీపింగ్ బాధ్యతలు కూడా ఇషానే చేపట్టే ఛాన్స్ ఉంది. ఐదో స్థానంలో బ్యాటింగ్ చేసేందుకు తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్ మధ్య పోటీ నెలకొంది. తిలక్ ఈ పర్యటనలో ఇప్పటికే టీ20 మ్యాచ్‌లు ఆడటంతో పాటు ఇండియా-ఏ తరఫున న్యూజిలాండ్-ఏతో జరిగిన అనధికారిక టెస్టులో హాఫ్ సెంచరీ చేశాడు. గైక్వాడ్‌కు కూడా గతంలో వన్డేల్లో మిడిలార్డర్‌లో ఆడిన అనుభవం ఉంది. మహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్ తొలి మూడు వన్డేల్లో తుది జట్టులో చోటు దక్కించుకోలేదు. కాంబోజ్ దూరం కావడంతో వీరిలో ఒకరికి అవకాశం లభించనుంది. అర్ష్‌దీప్ సింగ్, గుర్నూర్ బ్రార్, ఆకిబ్ నబీలలో ఒకరికి విశ్రాంతి ఇస్తే సిరాజ్, కుల్దీప్ ఇద్దరికీ చోటు దక్కవచ్చు. మరోవైపు న్యూజిలాండ్ జట్టులోనూ పలువురు కీలక ఆటగాళ్లు టెస్టు సన్నాహాల కోసం వన్డే సిరీస్ నుంచి తప్పుకొన్నారు. దీంతో ఆ జట్టు కొత్త కూర్పుతో బరిలోకి దిగనుంది. మ్యాచ్ వివరాలు: నవంబర్ 13, శుక్రవారం ఉదయం 7.30 గంటలకు ప్రారంభం. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం, సోనీ లివ్‌లో లైవ్ స్ట్రీమింగ్ ఉంటుంది.

టీమిండియాకు బిగ్ బూస్ట్

న్యూజిలాండ్ చేరుకోనున్న రిషభ్ పంత్



టీమిండియాకు శుభవార్త. వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ న్యూజిలాండ్ పర్యటనకు బయలుదేరాడు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో సుదీర్ఘ రిహాబిలిటేషన్ అనంతరం వైద్య బృందం నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్స్ పొందాడు. గురువారం ఉదయం న్యూజిలాండ్‌కు పయనమయ్యాడు. శుక్రవారం వెల్లింగ్టన్‌లో భారత టెస్టు జట్టుతో కలవనున్నాడు. ఇరానీ కప్‌లో రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన పంత్.. అక్టోబర్ 1 నుంచి 4 వరకు జరిగిన మ్యాచ్‌లో సైడ్ స్ట్రెయిన్ గాయానికి గురయ్యాడు. అక్టోబర్ చివరి వారంలో బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు చేరుకుని కోలుకునే ప్రక్రియను ప్రారంభించాడు. ఫిట్‌నెస్ సాధించడంలో ఆలస్యం కావడంతో న్యూజిలాండ్-ఏతో జరిగిన నాలుగు రోజుల మ్యాచ్‌ల్లోనూ ఆడలేకపోయాడు. న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌తో పాటు భారత్-ఏ జట్టులోనూ పంత్‌కు చోటు కల్పించారు. అయితే పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తేనే ఆడే అవకాశం ఉంటుందని ముందే స్పష్టం చేశారు. ఇప్పుడు క్లియరెన్స్ రావడంతో భారత జట్టులో చేరేందుకు మార్గం సుగమమైంది. పంత్ రాకతో తుది జట్టు ఎంపికలో టీమ్ మేనేజ్‌మెంట్‌కు కొత్త తలనొప్పి ఎదురుకానుంది. భారత్-ఏ కెప్టెన్‌గా వ్యవహరించిన ధ్రువ్ జురెల్.. న్యూజిలాండ్-ఏతో నాలుగు ఇన్నింగ్స్‌ల్లో ఓ సెంచరీ, ఓ అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. మరోవైపు సాయి సుదర్శన్ ఐదు ఇన్నింగ్స్‌ల్లో 91, 88 పరుగులతో రాణించగా, దేవదత్ పడిక్కల్ 199, 80 పరుగులతో సత్తా చాటాడు. దీంతో తుది జట్టులో ఎవరికి అవకాశం దక్కుతుందన్నది ఆసక్తికరంగా మారింది. వెల్లింగ్టన్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, అన్షుల్ కాంబోజ్‌లతో పంత్ కలవనున్నాడు. వన్డే జట్టు నుంచి విడుదలైన వీరు రెండు టెస్టుల సిరీస్‌కు సిద్ధమవుతున్నారు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పట్టికలో భారత్ ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉంది. 2027 జూన్‌లో జరిగే ఫైనల్ రేసులో నిలవాలంటే ఈ సిరీస్‌లో విజయాలు సాధించడం కీలకం.

అండర్-19 ఆసియా కప్ ఫైనల్‌కు చేరిన భారత్

సెమీఫైనల్లో ఆఫ్ఘనిస్థాన్‌పై 8 వికెట్ల తేడాతో గెలుపు
తొలుత ఆఫ్ఘన్‌ను 227/8కు పరిమితం చేసిన భారత్
లక్ష్యాన్ని 36.5 ఓవర్లలోనే ఛేదించిన యువ ఆటగాళ్లు
లక్ష్య రాయ్‌చందాని 93, ఆర్యవీర్ సెహ్వాగ్ 51



అండర్-19 ఆసియా కప్ 2026లో భారత యువ జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన సెమీఫైనల్లో ఆఫ్ఘనిస్థాన్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బౌలింగ్‌లో సత్తా చాటిన భారత కుర్రాళ్లు.. ఆ తర్వాత బ్యాటింగ్‌లోనూ అదరగొట్టి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించారు. దీంతో ఫైనల్లో పాకిస్థాన్‌తో తలపడనున్నారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. నోమన్ సలార్‌జాయ్ (51), షా ఫైసల్ రహీమీ (51) అర్ధశతకాలతో రాణించారు. సుబ్‌హాన్ జఖైల్ 31 పరుగులు చేశాడు. భారత బౌలర్లలో ఇషాన్ సూద్ మూడు వికెట్లు పడగొట్టగా, ఆర్యన్ సావ్‌సాని రెండు వికెట్లు తీశాడు. 228 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 36.5 ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి 230 పరుగులు చేసి గెలిచింది. కెప్టెన్ లక్ష్య రాయ్‌చందానీ (93) అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆర్యవీర్ సెహ్వాగ్ (51) అర్ధశతకంతో రాణించగా, వీకే వినీత్ (57 నాటౌట్) అజేయంగా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. యశ్‌వర్ధన్ చౌహాన్ 16 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

విదేశీ టీ20 లీగ్‌లపై ఐసీసీ కొరడా.. కొత్త ఆంక్షలకు రంగం సిద్ధం!



ప్రపంచవ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న టీ20 ఫ్రాంచైజీ లీగ్‌లపై మరింత నియంత్రణ సాధించేందుకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) సిద్ధమవుతోంది. లీగ్‌ల సంఖ్య భారీగా పెరిగిపోవడం, అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూల్‌కు ఆటంకం కలగడం, అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతుండటంతో కఠిన నిబంధనలు తీసుకురావాలని భావిస్తోంది. ఈ మేరకు ఏర్పాటైన సమీక్షా కమిటీ చేసిన ప్రతిపాదనలపై బాలిలో జరగనున్న ఐసీసీ త్రైమాసిక సమావేశంలో వివిధ దేశాల క్రికెట్ బోర్డుల చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు చర్చించనున్నారు. బంగ్లాదేశ్ మాజీ క్రికెటర్ తమీమ్ ఇక్బాల్ నేతృత్వంలో ఏర్పాటైన ఈ సమీక్షా బృందంలో ఈసీబీ ప్రతినిధి రిచర్డ్ గౌల్డ్, క్రికెట్ ఆస్ట్రేలియాకు చెందిన టాడ్ గ్రీన్‌బర్గ్, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ఫ్రాంచైజీ లీగ్‌ల నియంత్రణకు సంబంధించి పలు కీలక సిఫార్సులు చేసింది. ఇవి అమల్లోకి వస్తే ప్రపంచవ్యాప్తంగా పలు లీగ్‌ల ఆర్థిక పరిస్థితి, నిర్వహణపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా తుది జట్టులో ఆడే విదేశీ ఆటగాళ్ల సంఖ్యపై పరిమితి విధించాలన్న ప్రతిపాదన ప్రధానమైంది. ప్లేయింగ్ ఎలెవన్‌లో గరిష్ఠంగా నలుగురు విదేశీ ఆటగాళ్లను మాత్రమే అనుమతించే నిబంధనను అన్ని లీగ్‌లకు తప్పనిసరి చేయాలని కమిటీ సూచించింది. ఇది అమలైతే యూఏఈకి చెందిన ఇంటర్నేషనల్ లీగ్ టీ20 (ఐఎల్‌టీ20), అమెరికాకు చెందిన మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ)లకు గట్టి ఎదురుదెబ్బ తగలనుంది. ప్రస్తుతం ఐఎల్‌టీ20లో గరిష్ఠంగా తొమ్మిది మంది, ఎంఎల్‌సీలో ఆరుగురు విదేశీ ఆటగాళ్లు ఆడుతున్నారు. ఒకవేళ నలుగురి నిబంధనను కచ్చితంగా అమలు చేస్తే, స్థానిక ఆటగాళ్లపైనే ఎక్కువగా ఆధారపడాల్సి వస్తుంది. దీనివల్ల ఈ లీగ్‌ల నాణ్యత, వాణిజ్య విలువ దెబ్బతినే ప్రమాదముందని నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు లీగ్‌లకు అనుమతులు ఇచ్చే ప్రక్రియలో ఐసీసీకి మరిన్ని అధికారాలు ఇవ్వాలని కమిటీ ప్రతిపాదించింది. ప్రస్తుతం ఆయా దేశాల బోర్డులే స్థానిక లీగ్‌లకు అనుమతి ఇస్తున్నాయి. ఇకపై ఆ అనుమతులను సమీక్షించే, అవసరమైతే రద్దు చేసే అధికారం ఐసీసీకి ఉండాలని సూచించింది. అలాగే, లీగ్‌లలో పారదర్శకత కోసం ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ (ఏసీయూ) పర్యవేక్షణను తప్పనిసరి చేయాలని, బెట్టింగ్ కంపెనీలు లేదా వాటి అనుబంధ సంస్థల స్పాన్సర్‌షిప్‌లపై పూర్తిస్థాయి ఆంక్షలు విధించాలని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం దక్షిణాఫ్రికాకు చెందిన ఎస్ఏ20 సహా పలు చిన్న లీగ్‌ల ఆదాయంపై ప్రభావం చూపనుంది. ఈ తాజా ప్రతిపాదనలపై లీగ్ వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇప్పటికే మనుగడలో ఉన్న లీగ్‌లకు పాత నిబంధనలే కొనసాగుతాయన్న భరోసా గతంలో లభించిందని, ఇప్పుడు అకస్మాత్తుగా విదేశీ ఆటగాళ్లపై పరిమితులు విధిస్తే లీగ్‌లను నడపడం అసాధ్యమని ఒక ఫ్రాంచైజీ అధికారి పేర్కొన్నారు. చీఫ్ ఎగ్జిక్యూటివ్స్ కమిటీ ఈ అంశాలపై సమగ్రంగా చర్చించిన తర్వాత, తుది నిర్ణయం కోసం ఐసీసీ బోర్డుకు సిఫార్సులను పంపనుంది.



మామ్ గిల్ట్ అంటే ఏంటో అప్పుడే తెలిసింది!

బాలీవుడ్‌లో కియారా అద్వానీ జర్నీ దేదీప్యమానంగా సాగిపోతుంది. ఓవైపు నటిగా బిజీగా ఉంటూనే? కుటుంబ బాధ్యతలు అంతే విధిగా నిర్వర్తిస్తుంది. అమ్మగా సైతం ప్రమోషన్ రావడంతో? ఆ మాతృత్వపు మధిరిమలను ఆస్వాదిస్తున్నారు. ఈనేపథ్యంలో తాజాగా గర్భధారణ సమయం నుంచి ప్రసవానంతరం దశ వరకు కియారా ఎదుర్కొన్న భావోద్వేగ మార్పుల గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తొలిసారి గర్భం దాల్చినప్పుడు ఎదురయ్యే హార్మోన్ మార్పులు, వాంతులు, శారీరక ఇబ్బందుల వల్ల ఎంతగానో ఇబ్బంది పడ్డానని కియారా గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా తొలి మూడు నెలలు ఎవరికీ చెప్పలేక మనసులోని భావాలను పంచుకోవడానికి ఓ సరైన వేదిక కోసం వెతికానని తెలిపారు. ఆ సమయంలో తోటి నటీమణులు, తల్లులైన అలియా భట్, కత్రినా కైఫ్, పాత్ర లేఖలతో నిరంతరం టచ్‌లో ఉండి ఒకరికొకరు ధైర్యం చెప్పుకున్నామన్నారు. ఏ పరిశ్రమలోనైనా మహిళలను మహిళలే బాగా అర్థం చేసుకోగలరని కియారా అభిప్రాయపడ్డారు. ప్రసవానంతరం మళ్లీ సినిమాల్లోకి రీఎంట్రీ ఇవ్వడం ఎలా? కెరీర్‌ను, కుటుంబాన్ని ఒకే సమయంలో ఎలా బ్యాలెన్స్ చేయాలి? అనే విషయాలపై అలియా భట్‌తో ప్రత్యేకంగా చర్చించినట్లు కియారా తెలిపారు. ఒక వైపు కుటుంబం.. మరోవైపు వృత్తిని బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకెళ్లడం చిన్న విషయం కాదు. ప్రస్తుతం కియారా రెండవ సారి గర్భం దాల్చిన సంగతి తెలిసిందే. మరికొన్ని నెలల్లో మరో బిడ్డకు జన్మనివ్వనుంది. ఈ నేపథ్యంలోనే పరిశ్రమలో తోటి హీరోయిన్ల మధ్య ఇలాంటి ఆరోగ్యకరమైన బాండింగ్ ఉండటం తనకెంతో మానసిక ఊరటనిచ్చిందన్నారు. తొలి సంతానం పుట్టిన తర్వాత ఎదురైన ఒంటరితనాన్ని అధిగమించడానికి ఫ్రెండ్స్ గ్రూప్ ఒకరికొకరు సపోర్ట్‌గా నిలిచారని తెలిపారు. షూటింగ్‌లు, బిజీ షెడ్యూల్స్ మధ్య కూడా తల్లులుగా తమ బాధ్యతలను ఎలా నిర్వర్తిస్తున్నారనే అంశాలపై తరచూ ఫోన్లలో మాట్లాడుకుంటున్నట్లు తెలిపారు.



‘వారణాసి’.. ఏడాదిగా ఒక్కటేనా..

రాజమౌళి సినిమా కోసం ఏళ్ల తరబడి ఎదురుచూడటం అభిమానులకు కొత్తేమీ కాదు. కానీ ఈసారి మహేష్ బాబు సినిమా కావడంతో ఆ ఎదురుచూపులు మరింత ఎక్కువయ్యాయి. సినిమా మొదలైనప్పటి నుంచి ప్రతి చిన్న అప్డేట్ కోసం ఫ్యాన్స్ వెతుకుతున్నారు. గత ఏడాది నవంబర్‌లో ‘వారణాసి’ కాన్సెప్ట్ వీడియోను భారీ ఈవెంట్‌లో విడుదల చేశారు. అప్పట్లో ఆ విజువల్స్ చూసి అభిమానులు బాగా ఎగ్జైట్ అయ్యారు. కానీ ఏడాది గడుస్తున్నా మరో పెద్ద వీడియో మాత్రం రాలేదు. నిజానికి రాజమౌళి సినిమాలకు రెగ్యులర్ ప్రమోషన్ల అవసరం పెద్దగా ఉండదు. ఆయన ఒక్క వీడియో విడుదల చేసినా దేశవ్యాప్తంగా మంచి బజ్ వస్తుంది. ‘బాహుబలి’, ‘RRR’ సినిమాలతో సంపాదించుకున్న క్రేజ్ అలాంటిది. అయితే ఈసారి ‘వారణాసి’ విషయంలో అదే పద్ధతి ఎంతవరకు పనిచేస్తుందనేది ఆసక్తికరం. ఎందుకంటే ఇది కేవలం తెలుగు, హిందీ ప్రేక్షకుల కోసమే తీస్తున్న సినిమా కాదు. అంతర్జాతీయ ప్రేక్షకులను కూడా టార్గెట్ చేస్తున్నారు. మరోవైపు ‘వారణాసి’ కాన్సెప్ట్ వీడియోలోనే రాజమౌళి చాలా విషయాలు చూపించారు. ప్రపంచంలోని వేర్వేరు ప్రాంతాలు, అడ్వెంచర్, రామాయణంలోని కుంభకర్ణుడి ఎపిసోడ్‌తో సినిమాపై అంచనాలు పెంచారు. మహేష్ బాబును కొత్త లుక్‌లో చూపించారు. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్రలను కూడా పరిచయం చేశారు. అయితే సినిమా ఎలా ఉండబోతోందనే పూర్తి అవగాహన మాత్రం ఆ వీడియోతో రాలేదు. ఇక ‘RRR’ సమయంలో పరిస్థితి వేరు. ఎన్టీఆర్, రామ్ చరణ్ ఇద్దరికీ అప్పటికే తెలుగు రాష్ట్రాల్లో భారీ మార్కెట్ ఉంది. కానీ మహేష్ బాబుకు ‘వారణాసి’ మొదటి పాన్ ఇండియా సినిమా. అలాంటి హీరోను ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేయాలంటే రాజమౌళి పేరు ఒక్కటే కాకుండా సినిమా కంటెంట్‌ను కూడా ఎక్కువగా చూపించాల్సి ఉంటుంది. ముఖ్యంగా హిందీ, విదేశీ ప్రేక్షకులకు కథలోని ప్రధాన అంశాలను పరిచయం చేయడం ఉపయోగపడుతుంది. ఇప్పటికే ‘వారణాసి’ విడుదలకు 2027 ఏప్రిల్ 7 అని తేదీని ప్రకటించారు. అంటే సినిమాకు ఇంకా ఐదు నెలల సమయమే ఉంది. ఈ గ్యాప్‌లో పాటలు, పాత్రలకు సంబంధించిన వీడియోలు, ట్రైలర్ వంటి ప్రమోషన్లు చేయాల్సి ఉంటుంది. గతంలో ‘RRR’ కోసం రాజమౌళి పలు నగరాల్లో ఈవెంట్లు నిర్వహించారు. ఈసారి విదేశాల్లో కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేయాల్సి రావచ్చు.

లైఫ్ టైం లవ్ అంటూ పోస్ట్

గ్రీస్ అందాల మధ్య అనిరుధ్ -కావ్య దంపతులు!



కోలీవుడ్ సినీ ఇండస్ట్రీలో స్టార్ మ్యూజిక్ డైరెక్టర్గా పేరు సొంతం చేసుకున్న అనిరుధ్ రవిచందర్, సన్ రైజర్స్ హైదరాబాద్ సహా యజమాని కావ్య మారన్ ఎట్టకేలకు నవంబర్ 11న గ్రీస్ అందాల నడుమ వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. ఈ ప్రైవేట్ డెస్టినేషన్ వెడ్డింగ్ కి పలువురు సినీ, రాజకీయ,వ్యాపార రంగాల ప్రముఖులు హాజరై సందడి చేశారు. సాధారణంగా సోషల్ మీడియాలో రూమర్స్ వస్తున్నాయి అంటే అందులో దాదాపు కొన్ని నిజమవుతాయనే కామెంట్లు ఎప్పటికప్పుడు వ్యక్తం అవుతూనే ఉంటాయి. అయితే ఆ రూమర్స్ నిజమైనప్పుడు అభిమానులు కూడా ఆశ్చర్యపోతూ ఉంటారు. అలా గతకాలంగా సోషల్ మీడియాలో అనిరుధ్, కావ్య జంటపై పెద్ద ఎత్తున రూమర్స్ వెలువడిన విషయం తెలిసిందే. ఇక ఆ రూమర్స్ ను నిజం చేస్తూ ఈ జంట వివాహం చేసుకున్నారు. వివాహం తర్వాత అనిరుధ్ తమ పెళ్లికి సంబంధించిన ఫోటోలను అధికారికంగా ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకుంటూ అద్భుతమైన క్యాప్షన్ జోడించారు.” నా జీవితంలో ఒక్కసారి.. జీవితాంతం నిలిచిపోయే రోజు నవంబర్ 11” అంటూ ఆయన చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. లైఫ్ టైం లవ్ అంటూ షేర్ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ గా మారింది. మొత్తానికైతే ఇన్ని రోజులు రూమర్స్ గా సోషల్ మీడియాలో వైరల్ అయిన వార్తలు ఇప్పుడు ఎట్టకేలకు నిజమయ్యాయి. గ్రీస్ అందాల మధ్య అతిరథ మహారథుల సమక్షంలో అనిరుధ్, కావ్య పెళ్లి బంధంతో ఒక్కటయ్యారు. ఈ పెళ్లి వేడుకలలో వీరిద్దరూ ధరించిన దుస్తులు అభిమానులను కూడా విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రముఖ డిజైనర్ తరుణ్ తాహిలియాని డిజైన్ చేసిన లేత రంగుల దుస్తులను వీరు ధరించారు. అందులో అనిరుధ్ ఎంబ్రాయిడరీతో డిజైన్ చేసిన ఐవరీ కుర్తా, వేష్టి, లాంగ్ జాకెట్ ధరించగా.. కావ్య బ్లష్డ్ పింక్ ఎంబెల్లిష్డ్ లెహంగా ధరించింది. ఈ దుస్తులలో ఈ జంట చూడ చక్కగా ఉంది అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే కావ్య – అనిరుధ్ పెళ్లి వేడుక అంబరాన్ని తాకింది అనడంలో సందేహం లేదు.

ఇద్దరు పిల్లల తల్లిగా సాయిపల్లవిపై మరో ప్రయోగం!

ఓకే బంగారం- చిత్రంలో నిత్యా మీనన్ పాత్రను ఎంతో అద్భుతంగా చూపించిన మణిరత్నం నుంచి ఇప్పుడు మరో అద్భుతమైన రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామా కాన్సెప్ట్ సినిమాగా రూపొందుతోంది. -ఇంజి వెల్లం- టైటిల్ తో రూపొందుతున్న ఈ సినిమాలో విజయ్ సేతుపతి లాంటి జాతీయ ఉత్తమ నటుడి సరసన సాయిపల్లవి కథానాయికగా నటిస్తోంది. ఆసక్తికరంగా ఈ చిత్రంలో సాయిపల్లవి గృహిణిగా, ఇద్దరు పిల్లలకు తల్లిగా నటిస్తోంది. కోల్ కత బ్యాక్ డ్రాప్ లో రూపొందిస్తున్న ఈ చిత్రానికి మణిరత్నం లాంటి స్టార్ డైరెక్టర్ రచన, దర్శకత్వం వహిస్తుండటంతో దీనిపై చాలా చర్చ సాగుతోంది. అయితే దర్శకదిగ్గజం ఈ ట్యాలెంటెడ్ నటి పాత్రను ఎలా మలిచారో అనే చర్చ కొనసాగుతోంది. మణిరత్నం తన సినిమాల్లో నాయకానాయికల మధ్య రొమాంటిక్ కోణాన్ని అద్భుతంగా ఆవిష్కరిస్తారు. అలాంటి ఆవిష్కరణలు గతంలో ఎన్నో. ఆయన సినిమాల్లో నాయికల పాత్రలు కేవలం గ్లామర్ కోసమే ఉండవు. కథను ముందుకు నడిపించే ఆత్మలా ఉంటాయి. -ఓకే బంగారం- చిత్రంలో నిత్యా మీనన్ పాత్ర ఒక అర్బన్ ఆర్కిటెక్ట్‌గా, రిలేషన్‌షిప్‌పై స్పష్టమైన అభిప్రాయాలున్న మోడరన్ అమ్మాయిగా ఎంత సహజంగా కనిపిస్తుందో, మనసు విరిగినప్పుడు అంతే తీవ్రంగా స్పందిస్తుంది. ఇప్పుడు -ఇంజి వెల్లం-లో సాయిపల్లవి పాత్రను కూడా అదే స్థాయిలో ఎలాంటి కృత్రిమత్వం లేని సహజమైన పాత్రగా మణిరత్నం మలచినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు సాయిపల్లవి ఎక్కువగా కాలేజీ స్టూడెంట్ గా డాన్సర్ గా లేదా స్వతంత్ర భావాలున్న యువతి పాత్రల్లోనే ఎక్కువగా మెప్పించారు. అయితే అందుకు భిన్నంగా పరిణతి చెందిన గృహిణిగా నటిస్తుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇద్దరు పిల్లల తల్లిగా నటించడం సవాల్ అయినా కానీ.. దానిని నిరూపిస్తుందనే నమ్మకం ఉంది.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA